ఈనాడు కృష్ణా

మంగళవారం 15 ఆగస్టు 2017 | 16 పేజీలు



సర్వం సిద్ధం

సర్వాంగ సుందరంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్

మచిలీపట్నంసాంస్కృతికం, న్యూస్‌టుడే: స్వాంతంత్ర్య దిన వేడుకలను జిల్లాకేంద్రంలో ఘనంగా నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. 71వ స్వాంతంత్ర్య వేడుకలకు వేదిక కానున్న జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పోలీసు కవాతు, గౌరవ వందన స్వీకరణ, తదితర అంశాలను నిర్వహించడానికి వేదికలను రూపొందించారు. వీఐపీల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శకటాల రూపకల్పనలో ఆయా శాఖల సిబ్బంది (మిగతా 2వ పేజీలో)



స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబైన పోలీసు పరేడ్ మైదానం


ఆశల సాగు.. అవాంతరాలే..

లక్ష్య సాధనకు దూరంగా..

ఈ ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణమైన 3.28 లక్షలకు మించి 3.43 లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేయాలనేది లక్ష్యం. పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. మొత్తం అన్ని పంటలు కలిపి 2.53లక్షల హెక్టార్లు కూడా అవుతాయో లేదోనని అధికారులే ఆందోళన చెందుతున్నారు.

ఇక వరిని తీసుకుంటే 2.35లక్షల హెక్టార్లలో సాగుఅవుతుందని అంచనాలు రూపొందించగా ఇప్పటివరకు కేవలం 1.83లక్షల హెక్టార్లలో మాత్రమే వివిధ పద్ధతుల్లో సాగైంది.

పంటలసాగులో గత ఏడాది ఎదురైన పరిస్థితులు పునరావృతం కాకుండా ఆహార ఉత్పత్తులను పెంచేందుకు జిల్లా వ్యవసాయశాఖ తగు ప్రణాళికలతో ఆ దిశగా చర్యలు తీసుకున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఈ సారి కూడా సాగులో ఒడుదుడుకులు తప్పేలా కనిపించడం లేదు.





ఇలా.. పొలంగట్టుపై మోటారు ఇంజిన్ ఉంటేనే సాగు

న్యూస్‌టుడే,గొడుగుపేట (మచిలీపట్నం)

ప్రకృతి సహకరించక, పాలకులు పట్టించుకోక గత కొన్నేళ్లుగా సాగులో ఒడుదుడుకులు ఎదురవుతున్నాయి. శ్రీశైలం, నాగార్జునసాగర్‌ల నుంచి సక్రమంగా నీరు రాకపోవడంతో పట్టిసీమనీటి ద్వారా ఎలాగోలా నానా అవస్థలు పడి సాగు చేస్తున్నారు. కానీ జిల్లాలో పూర్తిస్థాయిలో మాత్రం సాగు సాగడం లేదు. దీంతో ఆహార ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. ఇది తలసరి ఆదాయంపై కూడా ప్రభావం చూపుతుంది. ఈ ఏడాది అది పునరావృతం కాకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశాలతో జిల్లా వ్యవసాయశాఖ కూడా ఆదిశగా చర్యలు తీసుకుంది. ఎన్ని చర్యలు తీసుకున్నా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు చూస్తే ఈ ఏడాది గతం పునరావృతం అవుతుందా అన్న అనుమానం కలుగుతుంది. జిల్లా వ్యవసాయశాఖ పూర్తిస్థాయిలో సాగు చేపట్టేలా ఈ ఖరీఫ్‌కు ప్రణాళికలు రూపొందించింది. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో గ్రామస్థాయి నుంచి మండలం, డివిజన్, జిల్లా వారీగా సమావేశాలు నిర్వహించి ఈ ఏడాది ఖరీఫ్‌లో 2.35లక్షల హెక్టార్లలో వరి సాగు అవుతుందని అంచనాలు సిద్ధం చేసింది. ఇప్పటివరకు కేవలం 1.83లక్షల హెక్టార్లలో మాత్రమే వివిధ పద్ధతుల్లో సాగైంది. ఆయా ప్రాంతాల రైతులు అందరూ ముందుగానే నీళ్లు వదిలి పాలకులు ఇచ్చిన భరోసాతో సాగుకు సమాయత్తమయ్యారు. ముందుగా వచ్చిన నీళ్లు మురిపించి ఆగిపోవడం, ప్రకృతి కూడా సక్రమంగా సహకరించకపోవడంతో ప్రస్తుతం శివారుసాగు ప్రశ్నార్థకంగా మారింది.

శివారు బీడేనా?

జిల్లాలో గతకొన్నేళ్లుగా ఆయా ప్రాంతాల్లో శివారు పొలాలు బీడుగా మారిపోతున్నాయి. ఇలా దాదాపు లక్ష ఎకరాల వరకు బీడుగా వదిలేయాల్సి రావడంతో నమ్ముకున్న భూమి కూడు పెట్టకపోవడంతో సన్నకారు రైతులు ఏంచేయాలో తెలియక పూలు అమ్మిన చోట కట్టెలు అమ్మలేనట్లు (మిగతా 2వ పేజీలో)

హుస్సేన్‌పాలెం ప్రాంతంలో ఎండిపోతున్న పొలాలు

అంతర పంటల సాగు జరుగుతోంది

పత్తిలో అంతరపంటగా కందుల సాగు జరుగుతోంది. 8,500 హెక్టార్లలో రైతులు ఈ సాగుచేపట్టారు. పొలాల గట్లు, దిబ్బలపై కూడా కందుల సాగు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. దీనిలో భాగంగా మండలస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. రైతులు కూడా అవగాహనతో ముందుకు రావాలని కోరుతున్నాం. బీపీటీ స్థానంలో 1061 సాగు చేయించి ఉత్పత్తులు పెంచడానికి చర్యలు తీసుకున్నాం కానీ ఎక్కువమంది బీపీటీవైపు మొగ్గు చూపడం వాస్తవమే. 1061 కూడా బాగానే సాగవుతుంది. ఏదీ ఏమైనా గత ఖరీఫ్‌కంటే ఎక్కువ ఉత్పత్తులు సాధించేలా కృషిచేస్తున్నాం.

– యు.నరసింహారావు, వ్యవసాయశాఖ జేడీ

సరికొత్త రూపు..!

- నిరుపయోగ ఖాళీ ప్రదేశాలు వినియోగంలోనికి
- ఆహ్లాదకరంగా మారుస్తున్న స్పా విద్యార్థులు
- నగరంలోని మూడు ప్రాంతాల్లో ప్రస్తుతం పనులు

ఈనాడు, విజయవాడ

విజయవాడలోని రహదారులు, కాలువల పక్కనున్న నిరుపయోగ స్థలాలను వినియోగంలోనికి తీసుకొచ్చేందుకు కొందరు విద్యార్థులు రంగంలోకి దిగారు. పిచ్చి మొక్కలను తొలగించి.. మట్టితో ఆ ప్రాంతమంతా చదును చేసి.. దగ్గరలో దొరికే పనికిరాని వస్తువులతోనే (మిగతా 2వ పేజీలో)



విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డులో ఖాళీ స్థలాన్ని చదును చేస్తున్న స్పా విద్యార్థులు

పశ్చిమం.. ఇక సస్యశ్యామలం

- చింతలు తీర్చనున్న చింతలపూడి ఎత్తిపోతల
- 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు
- చివరి వారంలో శ్రీకారం చుట్టనున్న ముఖ్యమంత్రి
- 18 నెలల్లో పూర్తి కానున్న పథకం

ఈనాడు – విజయవాడ

కృష్ణా డెల్టా రైతులను ఆదుకుంటున్న గోదావరి జలాలు.. మరో ఏడాదిన్నరలో పశ్చిమ ప్రాంతాన్ని కూడా సస్యశ్యామలం చేయనున్నాయి. ఇప్పటికే తీవ్ర సాగు, తాగునీటి కొరతతో అల్లాడుతున్న జిల్లాలోని ఎగువ ప్రాంత చింతలను చింతలపూడి పథకం తీర్చనుంది. ఇప్పటికే పట్టిసీమ ద్వారా డెల్టాకు సాగునీటి ద్వారా భరోసా దక్కింది. పూర్తిగా వర్షాధార ప్రాంతమైన పశ్చిమ కృష్ణాలో దుర్భిక్ష ఛాయలు కనిపిస్తున్నాయి. ఈ ప్రాంతానికి సాగర్ ఎడమ కాలువ ద్వారా నీరు అందితేనే సాగు, తాగునీటికి ఇబ్బంది ఉండదు. గత పదేళ్లుగా నాగార్జున సాగర్ నుంచి నీరు అరకొరగానే వస్తోంది. అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. రబీ కాలం సగం గడిచిన తర్వాత వస్తున్నాయి. దీనివల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాష్ట్ర విభజనతో ఈ సమస్య మరింత తీవ్రమైంది. ఈ నేపథ్యంలో కష్టాలను తీర్చేందుకు ఇప్పటికే పురోగతిలో ఉన్న చింతలపూడి పథకాన్ని జిల్లాకు విస్తరించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా (మిగతా 2వ పేజీలో)



చీపురుగూడెం వద్ద చింతలపూడి ఎత్తిపోతల పథకం తమ్మిలేరును దాటే ప్రాంతం

పశ్చిమం.. ఇక సస్యశ్యామలం

(మొదటిపేజీ తరువాయి) రెండో దశ కింద గోదావరి జలాలను జిల్లాకు తరలించనున్నారు. ఫలితంగా 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేశారు. మొత్తం రూ. 4,900 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే మొదటి దశ పనులు రూ. 1,700 కోట్లతో పశ్చిమ గోదావరి జిల్లాలో సాగుతున్నాయి. రెండో దశ కింద జిల్లాలో చేపట్టనున్న పనులకు త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టనున్నారు. గుత్తేదారులు త్వరలో పనులు ప్రారంభించనున్నారు. 18 నెలల్లో గోదావరి జలాలు జిల్లాలోకి అడుగుపెట్టనున్నాయి.

సాకారమయ్యేది ఇలా..

జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని సాగర్ చివరి ఆయకట్టు భూములకు సాగు నీరు, గ్రామాలకు తాగునీటి భరోసా కల్పించేందుకు చింతలపూడి పథకాన్ని జిల్లాకు విస్తరించేందుకు ప్రభుత్వం అధ్యయనం చేయించింది. దీనికి సీఎం అంగీకరించి, గత ఏడాది పరిపాలనపరమైన ఆమోదం ఇచ్చారు. దీనికి సంబంధించి టెండర్లు పూర్తి అయి పనులు ప్రారంభించేందుకు సిద్ధమైంది దీంతో మైలవరం, నూజివీడు, నందిగామ, తిరువూరు, గన్నవరం నియోజకవర్గాలకు ప్రయోజనం కలుగుతుంది. జిల్లాలో 2.10 లక్షల ఎకరాల సాగర్ ఆయకట్టుకే కాకుండా చిన్ననీటి పారుదల కింద ఉన్న మరో 70 వేల ఎకరాలకు కూడా నీరు అందుతుంది. ఇప్పటికే భూగర్భ నీటి మట్టాలు పూర్తిగా పడిపోయిన పల్లెల్లో కాలువలు నిండడం ద్వారా నీటి మట్టం గణనీయంగా పెరగనుంది. ❖ ఈ పథకం కింద పశ్చిమ గోదావరి జిల్లాలో 2 లక్షల ఎకరాలు కొత్తగా ఆయకట్టు వస్తుంది. కొవ్వాడ కాలువ ప్రాజెక్టు కింద ఉన్న 17 వేల ఎకరాలు, ఎర్ర కాలువ కింద 28 వేల ఎకరాలు, తమ్మిలేరు ప్రాజెక్టు కింద కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 25 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. కృష్ణా జిల్లాలోని సాగర్ ఎడమ కాలువ కింద ఉన్న జోన్ - 3 పరిధిలోని 2.10 లక్షల ఎకరాలు స్థిరీకరణ అవుతుంది. అంతా కలిపి 4.80 లక్షల ఎకరాలకు భరోసా దక్కనుంది. ❖ ఎత్తిపోతల కింద తొలి లిఫ్టు పశ్చిమ గోదావరి జిల్లా తాళ్లపూడి మండలంలోని తాటిపూడి వద్ద గోదావరి నదిపై 14 పంపులు ఏర్పాటు చేసి, 3 కి.మీ దూరం పైపుల ద్వారా 28 మీటర్లకు నీటిని ఎత్తిపోసి కాలువకు మళ్లిస్తారు. అక్కడి నుంచి 13.22 కి.మీ కాలువ ద్వారా గుడ్డిగూడెం చేరుతుంది. ఇక్కడ రెండో లిఫ్టు ద్వారా 14 పంపులతో 3.3 కి.మీ పొడవున్న పైపుల ద్వారా 86 కి.మీ ఎత్తుకు నీటిని తోడి చింతలపూడి ఎత్తిపోతల ప్రధాన కాలువలోకి పంపిస్తారు. అక్కడి నుంచి కాలువకు దిగువకు చింతలపూడి వరకు వెళ్లాక 82.15 కి.మీ నుంచి లింక్ కాలువ ద్వారా ఎన్ఎస్పీ వేంపాడు మేజర్‌కు అనుసంధానం చేస్తారు. ఈ లింక్ కాలువ పొడవు 12.85 కి.మీ, వేంపాడు మేజర్ నుంచి 21వ బ్రాంచి కాలువ, నూజివీడు బ్రాంచి కాలువ, జమలాపురం మేజర్, మైలవరం బ్రాంచి కాలువ, తదితరాల ద్వారా కృష్ణా జిల్లాలోని సాగునీరు అందుతుంది. ❖ మూడో లిఫ్టు చింతలపూడి ప్రధాన కాలువ 30వ కి.మీ వద్ద ఉన్న రౌతుగూడెం వద్ద 6 పంపులు ఏర్పాటు చేసి కిలోమీటరు పొడవు పైపుల ద్వారా 30 కి.మీ ఎత్తుకు నీటిని తోడి జల్లేరు జలాశయాన్ని నిర్మించి అక్కడ 20 శతకోటి ఘనపుటడుగు (టీఎంసీ)ల మేర నీటిని నిల్వ చేయనున్నారు. ఆ నీటిని అవసరమైనప్పుడల్లా ఈ పథకం కింద ఉన్న పల్లెలకు సాగు, తాగునీరు అందుతుంది.

టెండర్ల దశ దాటి.. : చింతలపూడి పథకానికి సంబంధించి ఇప్పటికే మొదటి దశ పనులు పురోగతిలో ఉన్నాయి. వీటి విలువ రూ. 1,700 కోట్లు. ఇటీవల పనుల వేగాన్ని పెంచారు. వీటిని రెండు ప్యాకేజీల కింద విభజించారు. మొదటి ప్యాకేజీ పనులను గాయత్రి, మెగా కంపెనీలు కలిపి చేస్తున్నాయి. రెండో ప్యాకేజీని గాయత్రి కంపెనీ చేస్తోంది. మొదటి దశలో కేవలం పశ్చిమ గోదావరి జిల్లాలో పనులు జరుగుతున్నాయి. ఈ పథకాన్ని కృష్ణా జిల్లాకు కూడా విస్తరించడంతో ఈ పనులను రెండో దశ కింద చేర్చారు. మొత్తం ఈ పథకం విలువ రూ. 4,900 కోట్లుగా నిర్ధరించారు. రెండో దశలో రూ. 3,200 కోట్ల పనులు చేపట్టనున్నారు. ఇందులో ప్రస్తుతానికి రూ. 2,250 కోట్లకు సంబంధించిన పనులను మూడు, నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. వీటి టెండర్లను ఖరారు చేశారు. మూడో ప్యాకేజీని మెగా కంపెనీకి రూ. 650 కోట్లకు, నాలుగో ప్యాకేజీని రూ. 1,600 కోట్లకు నవయుగ, ఆర్వీఆర్ కంపెనీలు చేజిక్కించుకున్నాయి. జల్లేరు జలాశయ నిర్మాణానికి సంబంధించి అటవీ శాఖ నుంచి అనుమతులు రావాల్సి ఉంది. ఈ పనులకు ఇంకా టెండర్లు పిలవలేదు. ఈ రెండు ప్యాకేజీల పనులను త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ నెలాఖరుకు పనులకు శ్రీకారం చుట్టనున్నారు. పైలాన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. 18 నెలల్లో పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఏడాదిన్నరలో గోదావరి జలాలు పశ్చిమ జిల్లాను తాకనున్నాయి.

త్వరలో పనులు ప్రారంభం

చింతలపూడి పథకానికి సంబంధించి మూడు, నాలుగో దశ టెండర్లు పూర్తి అయ్యాయి. గుత్తేదారులకు పనులు అప్పగించారు. త్వరలోనే ఇవి ప్రారంభమవుతాయి. 18 నెలల్లో గోదావరి జలాలు కృష్ణా జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి వస్తాయి. మెట్ట ప్రాంత రైతాంగానికి ఎంతో ఉపయోగపడనుంది. కృష్ణా జిల్లాకు 3,300 క్యూసెక్కుల మేర నీరు వస్తుంది. పదేళ్ల నుంచి కరవుతో అల్లాడుతున్న ఐదు నియోజకవర్గాలలోని భూములకు సాగునీరు అందుతుంది.

– శ్రీనివాస్ యాదవ్, పర్యవేక్షక ఇంజినీర్, పోలవరం

భూగర్భ జలాలు పెరుగుతాయి



మా మండలానికి ఈ పథకం ఎంతో ఉపయోగం. చెరువు ఆయకట్టు కింద భూములు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి. గోదావరి జలాల రాకతో చెరువులు, కాలువలకు నీరు వస్తుంది. బీడుపడిన పొలాలు సాగులోకి రావడంతో పాటు, భూగర్భ జలాలు కూడా పెరుగుతాయి. అదనంగా 25 శాతం ఆయకట్టు పెరిగే అవకాశం ఉంది. కేవలం వర్షాధారంపైనే ఆధారపడిన ఈ ప్రాంతం వారికి శుభవార్త ఇది. ఏడాది రెండు పంటలు వేసుకునే అవకాశం కలుగుతుంది. **– పిచ్చయ్య, ముసునూరు**

తాగునీటి సమస్య తీరుతుంది



సాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగు చేస్తున్న మా భూములకు రాష్ట్ర విభజన అనంతరం పూర్తిస్థాయిలో నీరందే పరిస్థితి ఇప్పటివరకు రాలేదు. గోదావరి జలాలు ఈ ప్రాంతానికి తీసుకురావడం ద్వారా అయినా భూములకు అవసరమైన సాగునీరు అందుతుందనే ఆశిస్తున్నాం. ఇది మెట్ట ప్రాంతం కావడంతో వేసవిలో అయితే తాగడానికి నీరు లేక మూగజీవాల అల్లాడుతున్నాయి. గోదావరి నీటితో సాగు, తాగునీటి కొరత కూడా తీరుతుందనే ఆశ ఉంది. వీలైనంత త్వరగా ప్రభుత్వం నీటిని ఇక్కడికి తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. **– మారేశ్వరరావు, రైతు, చంద్రుపట్ల**

ఆశల సాగు.. అవాంతరాలే..

(మొదటిపేజీ తరువాయి) కూలికి వెళ్లలేక పట్టణాలు వలస వెళ్లిపోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. పామర్రు హెడ్ రెగ్యులేటరీ నుంచి దిగువకు రావాల్సిన నీరు రాకపోవడంతో గూడూరు మండలంలోని పినగూడూరులంక, జక్కంచర్ల, కల్పటం, ముక్కొల్లు తదితర ప్రాంతాలతోపాటు పెడన మండలంలోని జింజేరు, అచ్చయ్యవారి పాలెం, బందరు మండలంలోని తాళ్లపాలెం, కానూరు, పెదపట్నం ఇలా పలు గ్రామాల్లోని పొలాలన్నీ బీడుగా వదిలేస్తున్నారు. బంటుమిల్లి కాలువ కింద ఉన్న బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని శివారు పొలాలదీ ఇదే పరిస్థితి. సాగుకోసం వేసిన నారుమళ్లు, వెదపొలాలు కూడా ఎండిపోతున్నాయి. ఈ ఏడాదికూడా పొలాలు సాగు అయ్యేలా కనిపించడం లేదు. శివారు ప్రాంతాలే కాకుండా మిగిలిన ప్రాంతాల్లో కూడా ఓ పక్క నాట్లువేస్తుంటే మరో పక్క నీళ్లు లేక వెలవెల బోతున్నాయి. నీటివనరులతోపాటు వర్షపునీటిని వినియోగించుకుని 25వేల హెక్టార్లలో వెదసాగు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. 30వేల ఎకరాల్లో మాత్రమే వెదపద్ధతిలో సాగైంది. రెయిన్ గన్స్, స్ప్రింకర్లు ఉపయోగిస్తామన్నారు. వాటి ఊసెత్తడం లేదు.

దిగుబడులు పెరిగేనా..? : గత ఖరీఫ్‌లో అన్ని పంటలు కలిపి 19.22లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడులు వచ్చాయి. వివిధ పంటల ఉత్పత్తులు తగ్గిపోవడం ఆక్వారంగం దూసుకుపోవడం చూసిన పాలకులు అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన కృష్ణా జిల్లాలో వరితో పాటు ఇతర ఉత్పత్తులు కూడా పెరగాల్సిన ఆవశ్యకతను గుర్తించి ఆదిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఈ ఏడాది 29లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడులు సాధించడానికి చర్యలు చేపట్టారు. దిగుబడులు పెంచడానికి వ్యవసాయశాఖ ఎన్నుకున్న మార్గం బీపీటీ సాగు తగ్గించి 1061 సాగును పెంచితే గణనీయంగా దిగుబడులు పెరుగుతాయని అంచనా వేశారు. వారి అంచనా తలకిందులైంది. ఎందుకంటే ఈ ప్రాంతం ఆప్రాంతం అన్న తేడాలేకుండా జిల్లా వ్యాప్తంగా ఎక్కువశాతం రైతులు బీపీటీవైపే మొగ్గుచూపుతున్నారు. బీపీటీ సన్నరకాలు కావడం ధర ఎక్కువగా రావడంతోపాటు అపరాలకు నేల అనువుగా ఉంటుంది. అందుకే రైతులు అధికశాతం బీపీటీ రకాలనే సాగు చేస్తున్నారు. ఇప్పటివరకు సాగైన విస్తీర్ణంలో 60 శాతానికిపైగా బీపీటీనే సాగైంది.

మిగిలిన పంటలదీ అదే పరిస్థితి : వరితో మిగిలిన పంటల్లో కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. పశ్చిమ కృష్ణాలోని తిరువూరు, గంపలగూడెం, చాట్రాయి, కంచికచర్ల తదితర మండలాల్లో పత్తిలో అంతరపంటగా కందులు సాగు చేయడం, చెరకులో కూడా పంట రకాల మార్పిడి లాంటి చర్యలతో ఉత్పత్తులు పెంచే ఏర్పాట్లు చేసినా ఆశించిన స్థాయిలో రైతుల నుంచి స్పందన రావడం లేదు. వరిసాగుచేసే పొలాల దిబ్బలను కూడా ఖాళీగా వదలకుండా కందులు సాగు చేపట్టేందుకు కృషిచేస్తామని జిల్లా వ్యవసాయశాఖ ప్రభుత్వానికి నివేదించింది. సాధారణంగా పొలాల్లో దిబ్బలను రైతులు ఖాళీగా వదిలేస్తారు. కొంతమంది మాత్రం పశుగ్రాసానికి వినియోగిస్తారు. ఆ దిబ్బలపై కూడా పంటలు సాగుచేస్తే మంచిదే. కందిపంట సాగు చేయించాలన్న వ్యవసాయశాఖ నిర్ణయం కూడా మంచిదే. అలా చేస్తే ఉత్పత్తులు పెరుగుతాయి. కానీ కందులసాగు అంశాన్ని క్షేత్రస్థాయి అధికారులు రైతుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో విఫలమవుతున్నారు. జిల్లావ్యవసాయశాఖ తీసుకున్న నిర్ణయాన్ని మండలాల్లోని అధికారులు అమలు చేయాల్సి ఉంటుంది. కానీ ఈ విషయంపై ఎవరూ పట్టనట్లు వ్యవహరిస్తుంటే ఫలితాలు ఎలా వస్తాయన్న విషయాన్ని గుర్తించాలి. ఇలా ఆహార ఉత్పత్తులు తగ్గిపోవడానికి కూడా అనేక కారణాలు ఉన్నాయి. వాటిని అధిగమించేందుకు లక్ష్యం నిర్ధేశించుకున్న అధికారులు దాన్ని సాధించడంలో మాత్రం చిత్తశుద్ధి చూపించడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపడితే పూర్తిస్థాయి సాగుకాకున్నా సాగు విస్తీర్ణం పెరగడానికి అవకాశం ఉంది. దీంతోపాటు పొలంగట్లు, దిబ్బలపై కందుల సాగుపై కూడా అన్నదాతలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి) తలమునకలై ఉన్నారు. ఇన్‌ఛార్జి డీఆర్వో వేణుగోపాల రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. రెవెన్యూ, మున్సిపల్ తదితరశాఖల సిబ్బంది రాత్రివరకు ఏర్పాట్లల్లో నిమగ్నమయ్యారు. మంగళవారం ఉదయం 9గంటలకు జాతీయపతాక ఆవిష్కరణ అనంతరం ఆర్థికమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి యనమల రామకృష్ణుడు గౌరవవందనం స్వీకరిస్తారు. అనంతరం మంత్రి సందేశం అందజేస్తారని జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం తెలిపారు. శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారయంత్రాంగానికి ప్రశంసాపత్రాలు అందజేస్తారు.

సరికొత్త రూపు..!

(మొదటిపేజీ తరువాయి) అందమైన కళాకృతులు, కూర్చునే బెంచీలను రూపొందిస్తున్నారు. తమలోని ప్రణాళికా నైపుణ్యంతో.. చిన్నచిన్న పార్కులుగా వాటిని మలుస్తున్నారు. విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్(స్పా) కళాశాల విద్యార్థులు ఈ సమాజహిత కార్యక్రమాన్ని చేపడుతున్నారు. నగరంలోని రైల్వే పార్శిల్ కార్యాలయం ప్రారంభంలో ఉన్న స్థలం, లబ్బీపేట వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద, బీఆర్‌టీఎస్ రోడ్డులోని నగరపాలక సంస్థ పార్కు సమీపంలో ఉన్న మూడు ఖాళీ ప్రదేశాలను ఎంచుకుని.. వాటికి అందమైన రూపునిస్తున్నారు. నిరుపయోగంగా చెత్తతో నిండి ఉన్న ఆ ప్రాంతాలను ఆహ్లాదకరంగా మారుస్తున్నారు. స్పాలో మొదటి ఏడాది నుంచి మూడో ఏడాది వరకూ చదువుతున్న విద్యార్థులు మూడు బృందాలుగా ఏర్పడి ఈ పనులను చేపడుతున్నారు. దక్షిణ భారతదేశంలోనే ఏకైక కేంద్ర ప్రభుత్వ ఆర్కిటెక్చర్ కళాశాల విజయవాడలోని స్పా. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి విద్యార్థులు ఇక్కడ చదువుతుంటారు. తొలుత నగరంలో పర్యటించిన విద్యార్థి బృందాలు.. ఎక్కడెక్కడ ప్రభుత్వానికి చెందిన ఖాళీ స్థలాలు రహదారులు, కాలువల పక్కన నిరుపయోగంగా ఉన్నాయనేవి పరిశీలించారు. తర్వాత.. వాటిలో మూడు ప్రాంతాలను ఎంచుకుని.. చెత్తా చెదారం తొలగించారు. మట్టితో ఆ ప్రదేశాలను చదును చేశారు. చుట్టూ మొక్కలను నాటారు. అక్కడికి సమీపంలోనే దొరికే నిరుపయోగ వస్తువులు, చెక్కలను తీసుకొచ్చి.. వాటిని కూర్చునేందుకు వీలుగా మలుస్తున్నారు. రైల్వే పార్శిల్ కార్యాలయం వద్ద ఉన్న స్థలంలో.. ఇనుప తుక్కుతో ఆకృతులను తయారుచేసి అమరుస్తున్నారు. దీనికోసం రైల్వే విభాగం అనుమతిని తీసుకున్నారు. ఇలాగే.. మిగతా ప్రాంతాల్లోనూ అక్కడి అధికారుల అనుమతితో పనులు చేస్తున్నారు.

పక్కా ప్రణాళికతో పనులు..

దేశవ్యాప్తంగా ఆర్కిటెక్చర్ కళాశాలలన్నింటికీ కలిపి నాసా పేరుతో విద్యార్థి విభాగం ఉంది. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్టూడెంట్స్ ఫర్ ఆర్కిటెక్చర్ పేరుతో ఏర్పాటు చేసిన ఈ విభాగంలో దేశవ్యాప్తంగా 240 కళాశాలలకు చెందిన విద్యార్థులున్నారు. వీరందరికీ నాసా ఆధ్వర్యంలో ప్రస్తుతం ఓ పోటీ పెట్టారు. దీనిలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న కళాశాలల విద్యార్థులందరూ వారి నగరాల్లో ఏదో ఒక పనికిరాని స్థలాన్ని ఎంచుకుని దానిని ప్రజలకు ఉపయోగపడేలా మార్చాలి. అదికూడా పక్కాగా డిజైన్లను రూపొందించి, స్థలంలో చేపట్టిన పనులను వీడియో తీసి.. మొదట ఆ ప్రాంతం ఎలా ఉంది, తర్వాత దానిని ఎలా మార్చారనే వివరాలన్నింటినీ నాసాకు పంపించాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా అన్ని కళాశాలల నుంచి వచ్చిన ఈ డిజైన్లు, పనులను పరిశీలించిన తర్వాత విజేతలను ఎంపిక చేస్తారు. దీనిలోభాగంగా ప్రస్తుతం స్పా విద్యార్థులు విజయవాడకు అందాలను అద్దేందుకు సిద్ధమయ్యారు.

అక్కడి వారి సహకారం తీసుకుంటూ..

నిధులు అవసరమైతే స్పాన్సర్ల సహకారం తీసుకుంటారు. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో ఎలాంటి నిధుల ఖర్చు లేకుండానే.. దగ్గరలో దొరికే వస్తువులతోనే పనులను చేపడుతున్నారు. రైల్వే పార్శిల్ కార్యాలయం వద్ద చేస్తున్న ఆధునికీకరణ కోసం అధికారుల సహకారం తీసుకున్నారు. ఈ ప్రదేశాలకు చుట్టూ అందమైన మొక్కలను సైతం నాటి ఆ ప్రాంతం మరింత ఆహ్లాదకరంగా మారేలా చేస్తున్నారు. ప్రయాణికులు సైతం కాసేపు కూర్చుని సేదదీరేలా ఈ ప్రదేశాన్ని మారుస్తామని స్పా విద్యార్థులు చెబుతున్నారు. ఒక్కో బృందంలో పాతిక మందికి పైగా విద్యార్థులు సభ్యులుగా ఉండి.. ఈ పనులన్నింటినీ వారే చేసుకుంటున్నారు. మట్టిని తవ్వి చదును చేయడం సహా అన్నీ వారే చేసుకుంటూ నగరానికి ఓ కొత్త రూపును అద్దుతున్నారు.

అంతా కలిసికట్టుగా చేస్తున్నాం..

చదువుకుంటూనే సమాజం కోసం ఇలాంటి సహకారం అందించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాం. మా సృజనాత్మకత, ప్రణాళికలను వినియోగించి నగరానికి అందమైన రూపును తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేయడం గొప్పగా భావిస్తున్నాం. **– నేతి కాళేశ్వర్, రెండో ఏడాది విద్యార్థి**

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 74, రిటైల్ ధర - 88, చికెన్ విత్ స్కిన్ -123 చికెన్ స్కిన్‌లెస్ - 145 **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం ధర - 79, 86, 96, చికెన్ విత్ స్కిన్- 154, చికెన్ స్కిన్‌లెస్- 164

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.57 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

పోరాట భూమి



నేడు పంద్రాగస్టు

ఉద్యమాలకు పురిటిగడ్డ.. గానుగపాడు పోతుగడ్డ

స్వాతంత్ర్య, రజాకార్ల ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పల్లె

ఉద్యమాలకు పురిటిగడ్డ.. తెల్లదొరలకు ఎదురొడ్డి పోరాడిన భూమి. స్వాతంత్ర్య సంగ్రామం, రజాకార్ల ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించింది. నవాబుల పాలనలో ఈ గ్రామాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకొని పరిసర గ్రామాల్లో శిస్తులు వసూళ్లు చేసేవారు. అదే తిరువూరు మండల పరిధిలోని గానుగపాడు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ గ్రామంపై ప్రత్యేకత కథనం.

న్యూస్‌టుడే, తిరువూరు

వరంగల్ జిల్లా మధిర పరిధిలో నాడు గానుగపాడు ఉండేది. ఈ గ్రామం మీదుగా తిరువూరు తాలుకాలోకి వ్యవసాయ ఉత్పత్తులు, ఇతరత్రా వస్తువులు తరలించాలంటే సరిహద్దులో పన్నులు వసూళ్లు చేసేవారు. గ్రామానికి సమీపంలో గల భవనంలో సరిహద్దు తనిఖీ కేంద్రం ఏర్పాటుచేసి నాకాబందీ నిర్వహించేవారు. చింతలపాడు వెళ్లే రహదారిలో గ్రామానికి సమీపంలో ఉన్న భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరి రూపురేఖలు కోల్పోయింది. బ్రిటీష్ కాలం నాటి భవనం, రజాకార్ల ఉద్యమ సమయంలో కేంద్రంగా కొనసాగిన గ్రామచావిడిని ప్రస్తుతం రెవెన్యూ కార్యదర్శి కార్యాలయంగా వినియోగిస్తున్నారు. ఎంతో చరిత్ర ఉన్న గానుగపాడులో ఉద్యమాలను నడిపినవారు అందరూ ప్రస్తుతం కాలం చేశారు. నవాబుల సంస్థాల విలీనం అనంతరం గానుగపాడును తిరువూరు మండల పరిధిలోకి చేర్చారు. ఒకప్పుడు గ్రామంలోకి అడుగు పెట్టాలంటే భయపడే పరిస్థితుల నుంచి ప్రస్తుతం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. శిథిల భవనాలు కాస్తా చరిత్రకు సాక్ష్యాలుగా మిగిలాయి.

గానుగపాడు రిపబ్లిక్ కమిటీ

తెలంగాణ కాంగ్రెస్ నాయకుడు బేతు కేశవరెడ్డి అధ్యక్షతన గానుగపాడు పరిసర గ్రామాల ప్రజలు సమావేశమై 'గానుగపాడు రిపబ్లిక్ కమిటీ'ని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడిగా చీవిరాల సీతారామయ్యను ఎన్నుకున్నారు. కమిటీలో కర్నాటి వెంకటరెడ్డి, పొట్టేటి సుబ్బారెడ్డి, శెట్టిపల్లి వెంకటప్పారెడ్డి, శీలం వెంకటరెడ్డి, చిక్కుళ్లగూడెంకు చెందిన టంటం బాలయ్య, పల్నాటి వీరయ్య, జి.కొత్తూరుకు చెందిన గుర్రాల హనిమిరెడ్డి, తోకచిచ్చు పల్లంరాజు, పల్లెర్లమూడికి చెందిన కవులూరు సత్యనారాయణ, చీరెడ్డి, పెద బసివిరెడ్డి, పొట్టేటి పొట్టిరెడ్డి, చారుగుండ్ల అప్పయ్య, చౌటపల్లికి చెందిన యరమల నాగిరెడ్డి, గుర్రాల చినకోటారెడ్డి, కామిరెడ్డి వెంకటరెడ్డి, గొల్లమందల అప్పయ్య, టేకులపల్లికి చెందిన కామిరెడ్డి రామిరెడ్డి, శీలం అచ్చిరెడ్డి, షేక్ ఇమాం, మంగనపూడి బిచ్చం, తెలంగాణ కమిటీ తరపున టి.హయగ్రీవాచారి, బొమ్మకంటి సత్యనారాయణరావులను సభ్యులుగా ఎన్నుకున్నారు. వీరిలో ఒకరు ముఖ్యమంత్రిగా, మరొకరు గవర్నర్‌గా, ఇంకొందర్ని మంత్రులుగా, కమిటీ కార్యదర్శిగా కేవీ కృష్ణమూర్తి, రిపబ్లిక్ ఆర్గనైజరుగా, అండర్ గ్రౌండ్ వర్కరుగా మురుకుంట్ల చంద్రమౌళీశ్వరశర్మను నియమించి స్వయం ప్రతిపత్తి ప్రకటించుకున్నారు.

అప్పట్లోనే ఆయుధాల తయారి

ప్రత్యర్థులను ఎదుర్కొనేందుకు గానుగపాడు రిపబ్లిక్ కమిటీ పోరాట పంథాను ఎంచుకుంది. తిరువూరుకు చెందిన గుండిమేడ లక్ష్మీనారాయణ (బుల్లోడు), పసుపులేటి వీరయ్యలను పల్లెర్లమూడి తీసుకువచ్చి పోరాటానికి కావాల్సిన ఆయుధ సామగ్రిని తయారు చేయించింది. ప్రమాదకరమైన ఆయుధాలను తయారు చేయటానికి సికింద్రాబాద్ నుంచి సర్దార్ నరసింహసింగ్‌ను పిలిపించారు. బ్రహ్మం ఇంటి వద్ద మందుగుండు సామగ్రితో కూడిన బాంబులు తయారు చేస్తుండగా పేలుళ్లు జరగటంతో బ్రహ్మం, నరసింహసింగ్ తీవ్రంగా గాయపడ్డారు. తిరువూరు తాలుకా చనుబండ, తిరువూరు, పెద్దవరం, తునికిపాడు గ్రామాల్లో తెలంగాణ కాంగ్రెస్ కార్యాలయాలను అధికారికంగా ఏర్పాటుచేసి కార్యకలాపాలను నిర్వహించారు. గ్రామాల్లోకి వచ్చే తెలంగాణ ప్రజలకు సహాయం అందించేవారు.

రజాకార్ల ఉద్యమంలో..:

1945 నుంచి 1952 వరకు జరిగిన తెలంగాణ ఉద్యమానికి (రజాకార్ల ఉద్యమం) తిరువూరు తాలుకా తోడ్పాటునందించింది. రజాకార్ల ఉద్యమం ప్రారంభమైన కొద్దిరోజులకే గానుగపాడు గ్రామానికి చెందిన వనం కృష్ణమూర్తి నాయకత్వంలో పోలిశెట్టిపాడుకు చెందిన కోటేరు రామచంద్రారెడ్డి, అత్తునూరు బాబిరెడ్డి, చల్లారి నరసింహం, గోదా సుబ్బయ్య, నూతక్కి వెంకటాచలం, వేము రాములు, వేపకూర పిచ్చియ్యలు గానుగపాడు వెళ్లి అక్కడి పోలీసు నాకాపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అప్పట్లో ఈ ఘటన ఈ ప్రాంతంలో తీవ్ర సంచలనం సృష్టించింది. ఇలా చెప్పుకొంటూ పోతే గానుగపాడు కేంద్రంగా జరిగిన ఎన్నో సంఘటనలు నిక్షిప్తమై ఉన్న కృష్ణా జిల్లా స్వతంత్ర్య సంగ్రామ చరిత్ర పుస్తకాన్ని తిరగేయాల్సిందే.



పవిత్రాలు సమర్పిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సుబ్రహ్మణ్యా.. శరణు.. శరణు

వైభవంగా పవిత్రోత్సవాలు

సింగరాయపాలెం (ముదినేపల్లి), న్యూస్‌టుడే: సింగరాయపాలెం - చేవూరుపాలెం కూడలిలోని శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో రెండో రోజు సోమవారం పవిత్రోత్సవాలు వైభవంగా సాగాయి. గోపూజ, పర్యగ్నికరణ, స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, నిత్య అర్చనలు, ప్రధాన హోమాలు, బలిహరణ వంటి పూజలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ పరసా విశ్వేశ్వరరావు దంపతులు, ట్రస్టు సభ్యుల దంపతులు పాల్గొని స్వామివారికి, దేవతామూర్తులకు పట్టు పవిత్రాలు సమర్పించారు. వేద మంత్రోచ్చరణల నడుమ ఆలయ అర్చకులు ఈ కార్యక్రమం జరిపించారు. ఆలయ ఏసీ ఎం.శారదాకుమరి, సిబ్బంది, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారి పవిత్రోత్సవాల్లో పాల్గొన్నారు.



స్వామివారికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

అలసత్వం సమ్మతం కాదు

ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి



మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: సమాజంలో నేరస్తులను చట్టం ముందు దోషులుగా నిర్ధారించి కోర్టులో శిక్షలు పడే విధంగా చేయగలిగినప్పుడే ప్రజలకు పోలీస్ శాఖపై మరింత నమ్మకం ఏర్పడుతుందని ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఆయన కోర్టు వర్క్ మానిటరింగ్ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోర్టులో కేసులు త్వరితగతిన పరిష్కారమై నేరస్తులకు శిక్షలు అమలయ్యేలా చూడడంలో కోర్టు మానిటరింగ్ సిబ్బంది పాత్ర కీలకమన్నారు. కోర్టు సమన్లు అమలు చేయడంలో జాప్యం పనికిరాదని, సత్వరం కేసులు పరిష్కారమైతే బాధితులకు స్వాంతన లభిస్తుందన్నారు. తద్వారా శాఖ పరంగా గౌరవ ప్రతిష్టలు మరింత ఇనుమడిస్తాయన్నారు. సమయాన్ని వృథా చేయకుండా త్వరితగతిన సాక్షులను ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంపై తక్షణ దృష్టి సారించాలని ఆదేశించారు. సాంకేతిక అవసరాల కోసం అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు.

కాచిగూడ - కాకినాడ మధ్య ప్రత్యేక రైళ్లు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కాచిగూడ - కాకినాడ మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు సీనియర్ మండల వాణిజ్య అధికారి ఉమామహేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈ రైలు(నెం. 07452) ఈనెల 24వ తేదీన కాచిగూడలో 18.45 గంటలకు బయలుదేరి నల్గొండ 21.05, మిర్యాలగూడ 21.32, గుంటూరు 00.45, విజయవాడ 01.50, కాకినాడ 05.40 గంటలకు చేరుతుందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో ఈ రైలు(07453) ఈ నెల 27న కాకినాడలో 18.10 గంటలకు బయలుదేరి విజయవాడ 21.50, గుంటూరు 23.00, మిర్యాలగూడ 01.10, నల్గొండ 01.45, కాచిగూడ 05.00 గంటలకు వస్తుందని తెలిపారు. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

17న ఫిట్‌మెంట్ సాధనకు మహా ధర్నా

మాచవరం (సీతారాంపురం): రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (జీసీజీటీఏ)ఆధ్వర్యంలో ఈ నెల 17న అలంకార్ సెంటర్‌లో ఫిట్‌మెంట్ సాధన కోసం మహా ధర్నా నిర్వహిస్తామని అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కె.భాస్కరరావు, ఏఆర్ చంద్రశేఖర్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2010, 2013లో జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు డిగ్రీ కళాశాల అధ్యాపకులుగా పదోన్నతి కల్పించారని, పదోన్నతి పొందిన అధ్యాపకులకు యూజీసీ వేతనాలు చెల్లించాల్సి ఉందన్నారు.

18న ఒంగోలు జాతి అభివృద్ధిపై చర్చాగోష్ఠి

గాంధీనగర్ (విజయవాడ) న్యూస్‌టుడే: ఒంగోలు జాతి పశుపోషకుల సమావేశం, ఒంగోలు జాతి అభివృద్ధిపై చర్చాగోష్ఠిని ఈ నెల 18వ తేదీన గాంధీనగర్‌లోని శ్రీరామా ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు జలగం కుమారస్వామి తెలిపారు. సోమవారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, పి.మాణిక్యాలరావు, శాసనసభ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 5గంటలకు రైతు నేస్తం పబ్లికేషన్స్ ప్రచురించిన డాక్టర్ ఎం.శివరామ్ రచించిన 'గోసంజీవని' 'ఆవులు, ఎద్దులు, సుళ్లు' పుస్తకాల ఆవిష్కరణ, పరిచయ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో రైతు నేస్తం ఎడిటర్ వై.వెంకటేశ్వరరావు, డాక్టర్ శివరామ్ పాల్గొన్నారు.

నేడు రెండు లారీల ఉల్లిగడ్డల లోడు రాక

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉల్లిపాయల ధరలు తగ్గుముఖం పట్టడంతో పాటు, ప్రజల అవసరాలకు సరిపడా సరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు వ్యవయసాయ మార్కెటింగు శాఖ అధికారులు తెలిపారు. విజయవాడలోని రైతుబజార్లకు ఆదివారం ఒక లారీ లోడు ఉల్లిపాయలు రాగా, కిలో రూ.22లు చొప్పున విక్రయించినట్లు చెప్పారు. ఇదే ధర సోమవారం కూడా కొనసాగిందన్నారు. మంగళవారం మరో రెండు లారీల సరకు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. వీటిలో ఒక లారీని విజయవాడలోని రైతుబజార్లకు, రెండో లారీని మచిలీపట్నం, గుడివాడ రైతుబజార్లకు కేటాయించనున్నట్టు వివరించారు.

ఇంకా అందని ఏకరూప దుస్తులు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఏకరూప దుస్తులు విద్యార్థులకు నేటికీ అందలేదు. ఆప్కో వస్త్రం సరఫరా చేసి కుట్టించి ఇచ్చే విధంగా ఒప్పందం కుదిరింది. జిల్లాలో 2,686 మండల పరిషత్తు, పురపాలక, జడ్పీ, ప్రభుత్వ పాఠశాలల్లో 1.84 లక్షల మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాల్సి ఉంది. ఆప్కోతో ఒప్పందం కుదిరినప్పటికీ సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎస్ఎస్ఏ అధికారులు ఇటీవల ఆ శాఖ రాష్ట్ర ఎస్పీడీ జి.శ్రీనివాసరావుకు తెలియజేశారు. కొలతలు సరిపోవటం లేదని, కుట్టే పద్ధతి బాగుండటం లేదని వివరించారు. కొలతలు తీసి ఆప్కోకు పంపాలని ఎస్పీడీ ఆదేశించినట్లు సమాచారం. బదిలీల హడావుడిలో ఉన్న ఉపాధ్యాయులు ఇప్పుడు పాఠశాలలవారీగా విద్యార్థుల కొలతలు తీసి పంపటం.. తిరిగి వాటిని ఆప్కోకు చేర్చటం కష్టసాధ్యమైన పనిగా అధికారులు చెబుతున్నారు. ఏకరూప దుస్తులు సకాలంలో అందించే ఏర్పాటు చేయాలని విద్యార్థుల ,తల్లిదండ్రులు కోరుతున్నారు.

మచిలీపట్నం

సినిమాలు

శ్రీనటరాజ్- రతీమన్మథులు **రేవతి-** గౌతమ్‌నంద **మినీరేవతి-** నిన్నుకోరి **శ్రీవినాయక్-** జయ జానకినాయక **సిరికృష్ణ-** లై **సిరివెంకటేష్-** ఫిదా **వెంకటేశ్వర-** నేనే రాజు నేనే మంత్రి **రాంశాంతి-** నక్షత్రం **రామరాజు-** -టాయ్‌లెట్ **బృందావన్-** దువ్వాడ జగన్నాథమ్

రైతుబజారు కూరగాయల ధరలు(నిన్నటివి)

కిలో రూపాయల్లో వంగ 24, బెండ 16, దొండ 14, టమాట 40, సొర 05, 06, దోస 14, బంగాళదుంప14, పచ్చిమిర్చి 26, బీర 12, బీట్‌రూట్ 22, బీన్స్ 60, అలసందలు 28, చిలకడదుంప 26, క్యాబేజీ 18, అరటికాయ 7, 8, మునగ 05, 04, చామ 26, కాకర 15, కంద 24, కీరదోస 20, క్యాప్సికం 48, ఉల్లిపాయలు 23, క్యారెట్ 54, కొత్తిమీర 10, 05, గోరుచిక్కుడు 20







ఆ మహాత్ములే మాకు స్ఫూర్తి

దేశసేవలో మమేకమవుతామంటున్న యువత

ఏ దేశానికి లేని యువశక్తి భారతదేశానికి ఉంది. విద్య, వైద్య, వైజ్ఞానిక, రాజకీయ, సేవా, రక్షణ ఇలా ఏ రంగం లోనైనా యువత తమదైన ముద్ర చూపుతూ ముందుకు దూసుకెళ్తోంది. అంతేకాదు స్వాతంత్ర్య సాధనలో తమ పోరాట పటిమను ప్రదర్శించిన నాటి భరతమాత ముద్దు బిడ్డలను స్ఫూర్తిగా తీసుకుని తాము కూడా దేశానికి తమ వంతు సేవ అందిస్తామని అంటున్నారు నేటితరం. కేవలం స్వాతంత్ర్య దినోత్సవం నాడు మాత్రమే నాయకులను స్మరించుకోవడం కాకుండా వారిని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడుస్తూ సమాజాసేవలో తమ వంతు సహకారం అందిస్తామని ఘంటాపథంగా చెబుతున్నారు. పంద్రాగస్టు సందర్భంగా నేటి యువత మనోగతంపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం.

- న్యూస్‌టుడే-పోర్టురోడ్డు

దేశ సేవకు అంకితమవుతా : రంజిత్‌కుమార్, హిందూ కళాశాల, ఎన్‌సీసీ విద్యార్థి



భారతీయులమైన మనమంతా ప్రతి రోజు రాత్రి గుండెల మీద చేతులు వేసుకుని ప్రశాంతంగా నిద్రిస్తున్నామంటే దానికి కారణం సైనికులే. సరిహద్దులో సైనికులు రక్షణగా ఉండబట్టే యావద్భారతావని నిశ్చింతగా జీవిస్తోంది. దేశ సైనికులను కూడా చూసి స్ఫూర్తిపొందిన నేను దేశరక్షణలో మమేకయ్యే ఉద్దేశంతోనే ఎన్‌సీసీలో చేరి 'ఎ' సర్టిఫికెట్‌ను సాధించాను. నూజివీడు, విజయవాడల్లో క్యాంప్‌లు చేశాను. ఎలాగైన దిల్లీ క్యాంప్ చేసి తప్పకుండా ఎన్‌సీసీ కోటాలో సైన్యంలో కొలువు సాధించాలని ఆశిస్తున్నాను.

దేశగౌరవాన్ని పెంచుతా: జి.సందీప్, పర్వతారోహకుడు




గ్రామీణ ప్రాంతానికి చెందిన నేను నావంతు బాధ్యతగా దేశానికి పేరు తీసుకొచ్చే క్రమంలో పర్వతారోహణను లక్ష్యంగా ఎంచుకున్నాను. దీనిలో భాగంగా బీసీరాయ్, చౌరీకాంజ్ పర్వతాలను ఎక్కాను. మీరాతాంగ్ గ్లేషియర్ పర్వతాన్ని సైతం అధిరోహించాను. దక్షిణాఫ్రికాలోని కిల్లిమంజారో పర్వతాన్ని ఎక్కేందుకు ఎంపికయ్యాను. ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి శిఖరరాజమైన ఎవరెస్ట్‌పై కాలుమోపి త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిస్తాను. ఆ విజయాన్ని దేశానికి అంకితం చేస్తాను.

సరికొత్త సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తా : పి.సందీప్, ఇంజినీరింగ్ విద్యార్థి



ఎందరో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు అద్భుతాలు సృష్టించారు. విదేశాల్లోనూ భారతీయులు తమ సత్తా చాటుతున్నారు. నేను కూడా అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని కొత్త ఆవిష్కరణలు రూపొందించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాను. అందుకే సీఎస్ఈ గ్రూప్‌ను ఎంచుకున్నాను. ప్రజలకు ఉపయోగపడే సరికొత్త సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి మన దేశానికి మంచి పేరు తీసుకువస్తా.

ఎప్పుడూ సైనికులమే: ఎం.అనీల్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్



దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన జాతీయ నాయకులను మనం స్మరించుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. దేశ రక్షణ కోసం యువత ఎప్పుడూ సైనికుల్లాగే ఉండాలి. దేశానికి అవసరమైన సమయంలో ఆపన్నహస్తం అందించాలి. ఓ విద్యార్థి సంఘానికి నాయకుడిగా ఉన్న నేను నా వంతు బాధ్యతగా దేశసేవలో తోడ్పాటు నందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను. ఎందుకంటే యువశక్తే భారతదేశానికి ఎంతో బలమనే విషయాన్ని అబ్దుల్‌కలాం వంటి నాయకులు పలుమార్లు ప్రస్తావించారు. అందుకే దేశసేవలో మన వంతు సహకారం ఎప్పుడు కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉండాలి.

నాయకత్వ పటిమ అవసరం: మహేష్, ఎస్ఎఫ్ఐ తూర్పు కృష్ణా కార్యదర్శి



భారతదేశం ప్రస్తుతం వేగంగా ఎదుగుతోందంటే దానికి కారణం యువతే. ఈ విషయం పలుమార్లు స్పష్టమైంది. అన్ని రంగాల్లో రాణిస్తున్న యువత రాజకీయ రంగంలో కూడా తమదైన ముద్రవేయాలి. యువత ఆలోచనలు, ఆశయాలు నేటి రాజకీయాలకు ఎంతో ఉపయోగం. ఎందుకంటే సరికొత్త ఆవిష్కరణలు చేసి అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నా యువతకు రాజకీయాల్లో తగు అవకాశాలు కల్పిస్తే ఎన్నో ఉపయోగాలుంటాయి. అందుకే రాజకీయాల్లోకి యువత రావాలి. విద్యార్థులు ఆ దిశగా ఆలోచించి నాయకత్వ పటిమను పెంచుకుంటే బాగుంటుంది.

సమాజసేవలో తరించేందుకే: అనూష, ఎన్ఎస్ఎస్ విద్యార్థిని, పద్మావతి డిగ్రీ కళాశాల



ప్రతి ఒక్కరికీ సామాజిక స్పృహ అనేది ఎంతో అవసరం. మనకు సమాజం ఏమి ఇచ్చింది అనే దాని కన్నా మనం సమాజ బాగు కోసం ఏంచేశామన్నదే ముఖ్యం. నేను కూడా అదే సిద్ధాంతాన్ని నమ్మి ఎన్ఎస్ఎస్‌లో చేరాను. వనం-మనం, నీరుచెట్టు తదితర ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా పలు ప్రాంతాల్లో మొక్కలు నాటాం. ఓటు విలువను తెలియజేసే విధంగా పెడనలో నిర్వహించిన క్యాంపులో చురుకైన పాత్ర పోషించాను. నేను చేసిన సేవ చాలా తక్కువని తెలిసినా అందులోనే నాకు ఎంతో సంతోషం కలిగింది.

గోకుల కృష్ణా.. గోపాల కృష్ణా



ఘనంగా వేడుకలు



లిటిల్‌ఫ్లవర్ స్కూల్లో ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు

మచిలీపట్నంసాంస్కృతికం,న్యూస్‌టుడే: పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగానిర్వహించారు. రాజుపేట లిటిల్‌ఫ్లవర్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో గోపిక, కృష్ణుల వేషధారణలతో చిన్నారులు సందడి చేశారు. కరస్పాండెంట్ నవీన్‌కృష్ణతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్న కార్యక్రమంలో కృష్ణాష్టమి విశిష్టతను వక్తలు తెలియజేశారు. నాగార్జున పబ్లిక్‌స్కూల్లో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని వైభవంగా



నాగార్జున పబ్లిక్ స్కూల్లో...

నిర్వహించారు. ఈసందర్భంగా విద్యాసంస్థ అధినేత వి. సుందరరామ్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడు సమాజానికి అందించిన భగవద్గీత సారాంశాన్ని బాల్యం నుంచే అవగతం చేసుకోవాలన్నారు. చిన్నారులు చేసిన ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈడేపల్లి భగవాన్ సత్యసాయి మందిరంలో కృష్ణాష్టమి వేడుకలను సత్యసాయి బాలవికాస్ చిన్నారులు ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాదు మాట్లాడుతూ సాయి, కృష్ణుల తత్వాలను అవగతం చేసుకుని ఉత్తమ జీవనగమనాన్ని రూపొందించుకోవాలన్నారు. కృష్ణలీలలు, కృష్ణాష్టమి విశిష్టతలను ఆధ్మాత్మిక



సత్యసాయిబాబా మందిరంలో విద్యార్థులతో మున్సిపల్‌ఛైర్మన్

కన్వీనర్ ఆంజనేయకుమార్ తెలియజేశారు. పరాసుపేట, ఈడేపల్లి, ఖొజ్జిల్లిపేట బాలవికాస్ చిన్నారులు ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. లేడియాంప్తిల్ బాలికల ఉన్నతపాఠశాలలో నీతి కథల పోటీలను ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ సత్యసాయిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎం.నీలిమ, పి. రమ్య, పర్వీన్ సుల్తానాలు వరుస బహుమతులు సాధించారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

మచిలీపట్నం సాంస్కృతికం,న్యూస్‌టుడే: క్రీస్తు చూపిన మార్గం అనుసరణీయమని పలువురు మతపెద్దలు అన్నారు. పట్టణంలోని మల్కాపట్నం ఐపీసీ చర్చిలో సోమవారం ఆరాధనా కార్యక్రమాన్ని ఫిన్ని శామ్యూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మత బోధకులు ఏఆర్ పాల్సన్, ఎం. పరంజ్యోతిలు మాట్లాడుతూ సమాజోద్ధరణకు ఏసు ప్రభువు మానవ రూపంలో జన్మించి అందించిన బోధనలు ఆచరణీయమన్నారు. సియోను వర్షిప్ బృంద ఆలపించిన క్రీస్తు గీతాలు ఆధ్యాత్మిక భావనను పెంపొందించాయి.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మత పెద్దలు

మచిలీపట్నం

విద్యార్థినికి వితరణ

పోర్టురోడ్డు: చదువుకునేందుకు పుస్తకాలు, ఏకరూపదుస్తులు కొనుక్కునే ఆర్థికస్థోమత లేక ఇబ్బందిపడుతున్న ఓ విద్యార్థినికి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న రాధిక అనే మహిళ చేయూతనందించింది. రాజుపేటకు చెందిన అబ్దుల్‌మౌసిం అనే ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థినికి రూ.5వేల ఆర్థికసాయం మౌసిం ఇంటి వద్ద సోమవారం అందజేశారు. హెల్పింగ్‌స్పాట్ సంస్థ అధ్యక్షుడు భార్గవ్, సభ్యురాలు గాయత్రీలేఖ, శ్రీగోల్డ్‌కవరింగ్ సంస్థ అధినేత సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా తెదేపానే...



సమావేశంలో మాట్లాడుతున్న బూరగడ్డ వేదవ్యాస్

భాస్కరపురం, న్యూస్‌టుడే: అభివృద్ధికి చిరునామా తెదేపానేనని శాసనసభ మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. సోమవారం స్థానిక టౌన్‌హాలులో మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేదవ్యాస్ మాట్లాడుతూ చంద్రబాబు ముందుచూపుతో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని చెప్పారు. డెల్టా రైతులకు నీటి సమస్య పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి మచిలీపట్నం నియోజకవర్గంలో మరోసారి తెదేపా అభ్యర్థులకు భారీ విజయాన్ని కట్టబెట్టే విధంగా కార్యకర్తలంతా కృషి చేయాలని కోరారు. ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూడేళ్లకాలంలో మచిలీపట్నం గ్రామీణ ప్రాంతాల్లో రూ.650కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మించనున్నామని చెప్పారు. జడ్పీటీసీ సభ్యుడు లంకే నారాయణప్రసాద్ మాట్లడుతూ దశల వారీగా శివారు ప్రాంతాలకు కూడా నీరందిస్తామని దానికి మంత్రి, ఎంపీ సమక్షంలో ప్రణాళికలు రూపొందించి విడతల వారీగా నీరందిస్తామని హామీ ఇచ్చారు. బూరగడ్డ రమేష్‌నాయుడు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీలు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. బూత్‌కమిటీల స్థాయి నుంచి అందరూ తెదేపా గెలుపు కోసం సమైఖ్యంగా కృషి చేయాలని సూచించారు. మండలపార్టీ అధ్యక్షుడు కుంచే దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెదేపా నాయకులు బుల్లయ్య మాట్లాడుతూ ఇళ్లు లేని వారికి దాదాపు 7000 ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ కార్యకర్తలు తమలో ఉన్న మనస్పర్థలు తొలగించుకుని 2019లో పార్టీ గెలుపుకు సైనికుల్లా కృషిచేయాలన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు కుంచే దుర్గాప్రసాద్, రామకృష్ణలను నాయకుల సమక్షంలో పలువురు కార్యకర్తలు గజమాలలతో సత్కరించారు. చిలంకుర్తి తాతయ్య, ఇలియాస్‌పాషా, తలారి సోమశేఖర్, రామకృష్ణ, మధు, వేణు పెద్దఎత్తున కార్యకర్తలు ,సర్పంచ్‌లు, నీటిసంఘ నాయకులు, పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

గొడుగుపేట, న్యూస్‌టుడే: జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని విజయకృష్ణా కోస్తా జాతీయరహదారి జనజాగృతి సంస్థ ప్రతినిధులు డిమాండ్ చేశారు. పింగళికి భారతరత్న ఇవ్వాలని కోరుతూ సోమవారం పట్టణంలోని విద్యార్థుల సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థ కన్వీనర్ సికినం కాళిదాసు మాట్లాడుతూ స్వాంతంత్ర్యం వచ్చిన దగ్గరనుంచి జెండా వందనం చేస్తున్నాం కానీ జెండాను రూపొందించిన మహనీయునికి ఎలాంటి గుర్తింపు లభించడం లేదన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని అన్ని పాఠశాలలు పర్యటించి విద్యార్థులనుంచి సంతకాల సేకరించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. పట్టణంలోని నారాయణ విద్యాసంస్థనుంచి కార్యక్రమాన్ని ప్రారంభించామని ఈ బృహత్తర కార్యక్రమంలో విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ సుమంత్, డీన్ భరణి, ఏవో మహేష్, సంస్థ కార్యదర్శి ఆదినారాయణ, వేముల అమర్‌నాధ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు సంతకాలు చేసిన ప్రతిని సంస్థ కన్వీనర్‌కు అందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Prime Auto ★ Used Cars Show Room Dr. NTR Health University Road, NH5, Ramavarappadu Ring, Vijayawada. ✆ 95501 22233, 0866 - 2452227/8.

BUSINESS SERVICES

ALEAP ఎగ్జిబిషన్‌లో స్టాల్స్ కొరకు సంప్రదించండి. ఏలీప్, ప్రభుత్వరంగ సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16, 17, 18 తేదీలలో మహిళలు తయారుచేయు ఉత్పత్తుల ప్రదర్శన జరుగును. ఈ వస్తు ప్రదర్శనలో వేసవి జ్యూట్ గార్మెంట్, హస్తకళలు, ఫుడ్‌ప్రాసెసింగ్, ఆయుర్వేద, సోలార్ మొలగు ఉండును. ఎగ్జిబిషన్‌లో స్టాల్స్ కొరకు సంప్రదించండి. ✆ 89789 88008, 88866 65897.

PRINTING SERVICES

ఫ్లాష్ ఫోటోస్టాట్: హైస్కూల్ రోడ్డు బస్‌స్టాప్, పటమట, విజయవాడ. ✆ 2550990. ★ AO బిగ్‌సైజ్ జిరాక్స్, ప్రాజెక్ట్ వర్క్స్, హై రిజల్యూషన్ కలర్ స్కానింగ్, బ్లాక్ & వైట్ కలర్ ప్రింట్స్, శుభలేఖలు, ఇన్విటేషన్ కార్డులు, ID కార్డులు, బ్రోచర్స్, ఫ్లెక్స్ బ్యానర్స్ ఆఫ్ ప్రింటింగ్ & బైండింగ్ వర్క్స్‌కు సంప్రదించండి.

BUSINESS OFFER

Best Opportunity House Wives/ Students/ Business Men/ Rtd Persons/ Employees. Visit our Life Changing Event. ✆ 95335 30186.

Best Investment Plan More Security and More Profit Clear details, Patamata, VJA ✆ 92950 56143, 92950 57143.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ & మూతలు తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరుకు కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 98483 43452.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) తయారు చేయండి, తయారైన సరుకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిం దిగా పాఠకులకు సూచిం చడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసు కుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధ మైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందిం చిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రక టనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

FOR SALE

మంచి రన్నింగ్ కండిషన్‌లో వున్న పేపర్ ప్లేట్స్/ విస్తరాకుల మిషనరీ అమ్మకమునకు కలదు. ✆ 70326 94535, 99081 69476.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2008 Certified Co. Household Goods Shifting anytime any where. ✆ 97043 64389, 92900 87673.

TENDER

SCRAP ITEMS FOR DISPOSAL

Scrap items like Mixed Assorted Iron, Manganese, Grinding Media, HRCS, Conveyor Belt, Electrical, Electrical Motor Scrap, Bearing Scrap, Aluminium, Aluminium Cable, Tyres, Batteries, Light Scrap, GI Scrap, Automobile Scrap, Refractory Bricks, Used Lubeoil / Grease Barrels, Wrapper, empty barrels etc. are available at our Units located at Ramapuram Village, Kodad Taluq, Nalgonda Dist & Sreepuram, Boincheruvupalli Village, Peapully Mandal, Kurnool Dist.. Interested parties may participate in the sale. You may collect tender form on payment of Rs.1,000/- (non refundable) by DD in favour of "RAIN CEMENTS LIMITED, Hyderabad" on or before 22.08.2017.

For further details you may contact:
K.SAMBASIVA RAO
General Manager (M.M.)
RAIN CEMENTS LIMITED
34, Rain Center, Srinagar Colony, Hyderabad - 500 073
Ph.040-40401217/ 40401234.
Mobile: 9705807711

BUILDING & CONSTRUCTION

సంజయరామ్ కన్‌స్ట్రక్షన్స్: అతితక్కువ ఖర్చు పూర్తి క్వాలిటీతో మీ ఇంటిని & ఏ కట్టడాలైనా కాంట్రాక్ట్ పద్ధతిలో నిర్మించబడును. ఇంటీరియర్స్ వర్క్స్, లోన్ సౌకర్యం. ✆ 90002 17513.

EDUCATION

"విద్యానవనం" సివిల్ సర్వీసెస్ (IAS, IPS, IFS) & గ్రూప్1, ఇతర పోటీ పరీక్షలకు అత్యుత్తమమైన శిక్షణ కొరకు గురునానక్ రోడ్ VJA-8. ✆ 83419 73286.

HOME TUITIONS

ప్రత్యూష హోం ట్యూషన్స్ LKG To P.G, B.Tech, Eamcet, NEET, JEE, IIT, CA, CPT, GRE, E & H కంప్యూటర్ ఆల్ హోంట్యూటర్స్ కు. ✆ 0866-6535749, 92900 05677.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

HOME NEEDS

MOSQUITO SCREENS

Image మస్కిటోనెట్స్ డోర్స్ & విండోస్, మాడ్యులర్‌కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్‌రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98494 23555, 98661 56677.

MARRIAGE SERVICES

చౌదరి మ్యారేజ్‌లింక్స్, విజయవాడ. దేశ, విదేశాలలో ఉన్న వధువు, వరులకు పెళ్ళి సంబంధములు కదుర్చబడును. (కమ్మవారికి మాత్రమే) ✆ 94905 52006 (వాట్సప్)

PERSONAL CLASSIFIEDS

LOST

పాస్‌పోర్టు పోయినది, పాస్‌పోర్టు నెం: M3144280 Vineet Kumar Biyani దొరికిన వారు సంప్ర: Do: 11-4-24 హద్దు సాహెబ్‌స్ట్రీట్, ఇస్లాంపేట, విజయవాడ-1 ✆ 098335 13191.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ సాయి జ్యోతిష్యాలయం జ్యోతిష్యం అంటే కంప్యూటర్, పుస్తకాలు చూసి చెప్పేదికాదు. పుట్టుకతో వచ్చిన హస్త సాముద్రికాలు (తలరాతలు) బట్టిచెప్పేదే జ్యోతిష్యం. స్త్రీ/పురుష సంప్ర: 87905 74488.

REAL ESTATE

FLAT FOR SALE

Penamaluru- CRDA Approved Ready to Occupy. 1266 S.Ft. E/F, 2 BHK Flat at Srihari Gardens @ 2700/- S.Ft. ✆ 70329 00579.

Luxury Flats Fully Finished 2, 3 B/R Flats for Sale in High Secured Luxury Gated Community @ Kanuru, Vijayawada. ✆ 98852 88853.

35 లక్షలకే విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి అతి దగ్గరలో 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. NTR హౌసింగ్ సంప్ర: 92464 82022, 94401 20033, 73372 43565.

విజయవాడ బందరానాయక్ నగర్ సింగ్‌నగర్ ఫ్లైఓవర్ దిగిన వెంటనే పెట్రోల్ బంక్ వెనుక వైపు 2 B/R, 3 B/R ఫ్లాట్స్, పాల్ సీలింగ్, ఉడ్ వర్క్స్, లిఫ్ట్, జనరేటర్, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకానికి కలవు. ✆ 77027 03975, 90143 53734.

నిడమానూరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఎదురుగా గూడవల్లిదారి వీదిలో 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 98664 06262, 83328 79270.

తాడిగడప గ్రామంలో లాస్ట్ బస్ స్టాప్ దగ్గర 2 BHK ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా అమ్మకానికి కలవు. ✆ 98664 06262.

ప్రసాదంపాడు BMPS రోడ్డు హైవేకి 200 Mts దూరంలో 1200 S.Ft కార్ పార్కింగ్, జనరేటర్తో 48K 2 BHK ఫ్లాట్, గేటెడ్ అమ్మబడును. ✆ 96764 87799.

VJA- NTR Health యూనివర్సిటీ ఎదురు నార్తర్నగర్లో యలమంచిలి హైట్స్‌లో New Luxury 4 BHK (3469 S.Ft) S.Ft 4,700/- ✆ 99638 86633.

గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న నిడమానూరులో మెయిన్‌రోడ్ అతిదగ్గరలో 2 B/R డీలక్స్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. స్టూడర్ పార్కింగ్, బ్యాంక్ లోన్ సౌ. 26 లక్షలకే ✆ 97014 83087.

సింగ్‌నగర్ వశిష్ఠ కాలనీలో 2B/R డీలక్స్ ఫ్లాట్ లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌకర్యాలతో అమ్మకం. ✆ 81868 79185, 93464 72233.

3 BHK ఫ్లాట్స్ శ్రీ లక్ష్మీ దుర్గ రెసిడెన్సీ, పెనమలూరు హైస్కూలు బస్‌స్టాప్ దగ్గర, వణుకూరు రోడ్డు మొదట గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. Cont: 93912 95583.

విజయవాడ బందరురోడ్డుకి దగ్గరగా పటమట దొంకరోడ్డు చివర వంతెన దాటిన వెంటనే BPS చేయబడిన ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్ అమ్మకం. ✆ 99853 04967.

పోరంకి మహాలక్ష్మీనగర్‌లో న్యూ 2 BHK-1200 S.Ft గల ఫ్లాట్ అమ్మకానికి కలదు. లిఫ్ట్, కార్‌పార్క్, జనరేటర్ సౌకర్యం కలవు. ✆ 91215 15957.

3BHK 1830 Sft 2nd Floor 7 Yrs. Old near NH5 Patur Road, Tadepalli Vijayawada. Cont: 9848994447. No Brokers.

3 BHK Flats for Sale 1700 Super Luxury (4 Acs) Lift, RO, Solar, Car Parking Full Furnished. P.Lanka, Poranki, Kanuru. ✆ 81869 58888.

3BHK Luxury Flat 1st Floor Ready to Occupy at Gollapudi one Centre, Krishna Dist. Contact: 9246542952/ 9546579542

2 BHK Flat for Sale. R.R. Towers, Main Road, Mangalagiri. Ph: 9985556230, Brokers Excuse.

3B/R E/F 1617 Sft 5th Floor D-Block Vasanthnagar Poranki, Vja with Car Prkg Secured Gated Community. Ph: 9666443677. Loan Avlble

బందరురోడ్డు అశోక్‌నగర్ టైమ్ హాస్పటల్ ఎదురు యార్లగడ్డ అపార్టుమెంట్ వీధిలో 2 BHK ఫ్లాట్స్ లిఫ్ట్, కార్‌పార్కింగ్‌తో గృహప్రవేశమునకు కలవు. ✆ 81214 07585.

సింగ్‌నగర్, ఆంధ్రప్రభకాలనీ తోటవారివీధిలో 2 BHK 1200 S.Ft 3 BHK 1530 S.Ft W/F ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. లిఫ్ట్, కార్‌పార్క్. ✆ 99493 44555.

మంగళగిరి – తెనాలి రోడ్‌లో నేషనల్ హైవే దగ్గర స్కూల్‌గ్రౌండ్ 2, 3 బెడ్‌రూమ్ ఫుల్‌ఫినిష్డ్ ఫ్లాట్స్ అన్ని ఆధునిక వసతులతో చ॥అ 3200/-లకే అమ్మకం. ✆ 92468 84929.

గుంటూరు విజయవాడ హైవేలో కాజ దగ్గర ఫ్లోర్స్ డెవలప్‌మెంట్స్ "అమృతవనర్స్" నందు సెమీ/ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్స్ కొన్ని స్పెషల్ ఆఫర్ రేట్‌లో అమ్మకమునకు కలవు. సంప్ర. ✆ 99592 43663

పోరంకి బందరురోడ్డుకి ఆప్ KM 2 B/R, 3 B/R అపార్ట్‌మెంట్స్ గండికుంట CRDAలో ఇండివిడ్యువల్ హౌస్ 33 లక్షలకే ఓపెన్ ప్లాట్లు కలవు. ✆ 94413 08887.

పోరంకి బందరురోడ్డుకి దగ్గరగా SGR టవర్స్ నందు 38 లా నుండి 2 BHK, 3 BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో గృహప్రవేశమునకు సిద్ధంగా వున్నవి. ✆ 92489 31111.

ప్రకాశం బ్యారేజి సమీపంలో ఉండవల్లి సెంటర్ దగ్గర 2,3 బెడ్‌రూమ్ ఫ్లాట్స్ అన్ని అత్యాధునిక వసతులతో 100% వాస్తుతో అమ్మకానికి కలవు. 92468 84929

అజిత్‌సింగ్‌నగర్ (VJA) నందమూరినగర్‌లో అతిసువిశాలమైన 3 & 2 BHK లగ్జరీ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 98485 57673, 96668 14977.

గన్నవరం రాయ్‌నగర్ చర్చి రోడ్‌లో రవీంద్ర భారతి స్కూల్ దగ్గర NTR ఎన్‌క్లేవ్ నందు 2BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 91000 55292.

గన్నవరం శ్రీనగర్ కాలనీలో సెయింట్ జాన్స్ స్కూల్ దగ్గర NTR ఎలైట్ నందు 3BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 91000 55292.

రామవరప్పాడు 2 పెట్రోల్ బంకుల మధ్యలో స్టేట్‌బ్యాంక్ దగ్గర G/F 2 BHK ఫ్లాట్ గ్రౌండ్‌హౌస్ నందు కవర్డ్‌కార్ గృహప్రవేశమునకు కలదు. టూవీలర్ పార్కింగ్‌తో. ✆ 98488 87519.

2 BHK 750 Sft. 18 లక్షలు. 1000 Sft. 24 లక్షలు 100% క్వాలిటీ & 100% వాస్తు అన్ని విద్యా సంస్థలకు అందుబాటులో వానపాముల గ్రామంలో పెదపారుపూడి మండలం Mr. రాజేష్. ✆ 7981408596; 9618351889.

బందరు రోడ్డుకు అతి సమీపమున అశోక్‌నగర్ నందు Floor కు రెండు ఫ్లాట్స్ చొప్పున నిర్మించనున్న 3 BHK Flats అమ్మకమునకు కలవు. ✆ 73829 81107.

HOUSE FOR SALE

Independent House, 2 Floors, 276 Sq. Yrd, 2800 S.Ft. for Sale in MBMR Colony, Edupugallu. ✆ 90003 45688.

గుణదల, ESI హాస్పటల్ వెనుక, ఆఫ్లాట్ గ్యాస్ కంపెనీ రోడ్డులో, 149 చ.గ. Duplex House అమ్మకమునకు కలదు. నార్త్ ఫేస్, 1.5 (నెగోషబుల్), నో బ్రోకర్స్. ✆ 99486 20502, 70931 66525.

41 లక్షలకే ఇండివిడ్యువల్ హౌస్‌లు & డూప్లెక్స్ హౌస్‌లు 80% లోన్ సౌకర్యంతో ★ VJA సిటీ పరిధిలో ★ బందరు రోడ్డుకి దగ్గరగా అమ్మకం. ✆ 94926 74836.

VJA పటమట మరిదు పుల్లారావు వీధిలో 93 గ॥ W/F గల G + 2 హౌస్ అమ్మకమునకు కలదు. D.No.58-5-24. ✆ 99893 15271.

1 టౌన్, కొత్తపేట, అనురాగ్ హాస్పటల్ ఎదురు సత్యాల వారి వీధి # 9-80-4 నందు 2 B/R 105 గ॥ ఉత్తరం ఫేస్ G +2 బిల్డింగ్ అమ్మకం. ✆ 70754 94569.

యనమలకుదురు – తాడిగడప డొంకరోడ్డులో గ్రూప్‌హౌస్ 2 B/R ఫ్లాట్ కార్ పార్కింగ్‌తో ★ వాటర్ ట్యాంక్ రోడ్డులో 104 గ॥ ఇండిపెండెంట్ హౌస్ కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 94942 42646.

VJA, BRTS రోడ్ ఫుడ్‌జంక్షన్ దగ్గర 152 చ॥గ॥ కేదారేశ్వరపేటలో 300 చ॥గ॥, టౌన్ రాయల్‌హోటల్ దగ్గర 50 చ॥గ॥ ఇళ్ళు అమ్మకము. ✆ 98488 90466.

ముత్యాలంపాడు, పాపరాజువీధి, బ్రైటన్, గోకుల్ టవర్స్‌లో 2 ఫ్లోర్, తూర్పు, ఈశాన్యం 2 B/R ఫ్లాట్ 25 గ., 693 S.Ft. రిజిస్ట్రేషన్ సంప్ర.: ✆ 94902 51775.

గొడవర్రు నందు W/F 115 గ॥ న్యూ బిల్డింగ్ 32L, 125 గ॥ న్యూ బిల్డింగ్ 33L, పోరంకిలో 2 BHK, తాడిగడప డొంకరోడ్డులో 2 BHK 40L. ✆ 98496 28585.

12 లక్షలకే 98 చ॥గ॥లో ఇల్లు నెలకి 3 వేలు అద్దె. కంకిపాడుకి, రింగురోడ్డుకి దగ్గర, స్పాట్ రిజిస్ట్రేషన్, VJAకి 15 కి॥మీ ★ (నో బ్రోకర్స్). ✆ 78429 15389.

కృష్ణలంక ఆనందభవన్‌రోడ్ చివర #41-26/1-23 నందు 113 గ॥ 2 పోర్షన్ల ఇండిపెండెంట్ బిల్డింగ్ అమ్మకం. సంప్ర: కొంగర సాయి (అడ్వకేట్ & నోటరీ). ✆ 94400 30039.

కానూరు గాంధీబొమ్మ సెంటర్ దగ్గర 96 చ॥గ॥లలో G+1 బిల్డింగ్ అమ్మకానికి కలదు. (లోన్‌సౌకర్యం కలదు) ✆ 99668 68265, 99662 25257.

VJA కృష్ణలంక రాణీగారి తోటలో 72 చ॥గ॥ (G+3) Bldg. (30 వేలు అద్దె వస్తుంది) 48 లక్షలు. లోటస్‌లో 104 చ.గ. స్థలం అమ్మకము. డైరెక్ట్ పార్టీలు. ✆ 70957 91736.

కేసరపల్లి మేధా టవర్స్ (IT హబ్)కి వాకబుల్ డిస్టెన్స్‌లో 220 గజాల్లో N/W కార్నర్ 2 B/R ఇండివిడ్యువల్ హౌస్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నది. ✆ 81214 48989.

LAND FOR SALE

చల్లపల్లి మండలం వక్కలగడ్డలో మెయిన్ రోడ్డు ప్రక్కన కృష్ణా గారి మెస్ ఇండస్ట్రీ ఎదురుగా ఉన్న 70 సెంట్ల స్థలం అమ్మబడును. Cont: 94938 52348.

PLOT FOR SALE

2 Acres Agriculture Land, Thotlavalluru Village & Mandal (H.Q) 100 Mtrs from 30 Ft Rd. 25KM from Benz Circle VJA (New Capital) for Sale @ 60 Lakhs. very Reasonable price genuine Property & Excellent for Investment. ✆ 9490831232 No Mediators.

ఉయ్యూరు దగ్గర CRDA ఫ్లాట్స్, చ॥గ॥ 5,900/-, 80% బ్యాంక్‌లోన్ బందరురోడ్డుకి అతి చేరువలో, సిటీబస్‌రూట్, తక్షణం ఇళ్ళు కట్టుకొనుటకు ఫ్లాట్స్ 9 గ॥ గోల్డ్ రిజి ఫ్రీ ✆ 92907 29258.

ఫ్రీ రిజిస్ట్రేషన్ గణపవరం దగ్గర విస్సన్నపేట వెళ్ళే హైవే ఫేసింగ్‌తో ఫ్లాట్స్ ప్రతి ఫ్లాట్‌కి పది సం॥ వయస్సు గల రెండు మామిడి చెట్లు కలవు. ✆ 99669 66796.

కృష్ణాజిల్లా నూతన రాజధాని గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, IT పార్క్ అవుటర్ రింగ్‌రోడ్ ఆత్కూరులో స్వర్ణభారత్ ట్రస్ట్ Opp NH5, 6 లైన్స్ నుండి 200 మీటర్ల దూరంలో CRDA LP 129/2015 లో డెవలప్‌చేసిన ఫ్లాట్స్ అమ్మకమునకు. స్పాట్ రిజిస్టర్ ✆ 99122 59799, 93944 99844.

గొల్లపూడిలో No.1 ఇన్వెస్ట్‌మెంట్ Vuda Plots: 99 చ॥గ॥ - 20 లక్షలు/ 190 చ॥గ॥లు - 28 లక్షలు/ 209 చ॥గ॥లు - 33 లక్షలు. ✆ 94948 81699.

కౌలుపాలెం ఆఫర్- 10గ॥ గోల్డ్ రిజిఫ్రీ బందరురోడ్ మంతెన దగ్గర బిగ్‌రోడ్‌సైడ్‌లో ఇంటి నిర్మాణమునకు ప్లాట్లు & సామ్రాజ్యం దగ్గర ఉదయంలో లోక్వర్ ఇంటిప్లాట్లు ✆ 88018 03689.

హనుమాన్‌జంక్షన్ వేలేరు ఆదిత్య గ్రూప్ ఆఫ్ వెంచర్‌లో 167 గ॥ రెండు ప్లాట్లు అమ్మకమునకు కలవు. ✆ 73063 15051.

నెలకు 5,000/- EMI కే CRDA ప్లాట్స్ హైదరాబాద్ రోడ్ హైవే ఫేస్ నందిగామలో L.P No: 66, ఏలూరు బైపాస్ 60 ఎం లే L.P No: 99&103. ✆ 92914 74747.

71 వ స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా 10% ఆఫర్‌తో విజయవాడ పరిసర ప్రాంతాలలో 15 లే, 10 నాస్ లే ఖలిన ప్రేక్షక సంస్థ శ్రీనాగసాయి గ్రూప్స్ రియల్ ఎస్టేట్‌వారి హనుమాన్ జం॥, గన్నవరం, అమరావతి, మంగళగిరి, కంచికచర్ల & వైజాగ్, బెంగుళూరు, హైదరాబాద్ ప్రాంతాలలో ఓపెన్ ప్లాట్స్ కొరకు సంప్రదించండి. www.srinagasaigroups.com ✆ 87907 66789.

విజయవాడ నూతన రాజధానికి దగ్గర అహ్లాదకరమైన వాతావరణంలో APCRDA అప్రూవ్ ప్లాట్లు అతి తక్కువ ధరలో కలవు. స్పాట్ Reg వారికి ప్రత్యేక బహుమతి. ✆ 80965 39999.

కంకిపాడు బస్‌స్టాండ్‌కి 2 కి.మీ దూరంలో తక్షణ ఇంటి నిర్మాణానికి అనువైన CRDA అప్రూవ్ ఓపెన్ ప్లాట్స్ E/W ఫేస్, 70% బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 99491 38585.

కంచికచర్ల, పరిటాల, జూపూడి, ఇబ్రహీంపట్నం, కొండపల్లి, నున్న, గొల్లపూడి, రాయనపాడు, అంబాపురంలలో ప్లాట్లు అమ్మడబడిన, కొనదలచినవారు సంప్ర ✆ 95530 04786.

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్‌రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు, చ॥గ॥ రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 95051 83218.

కేటిపల్లికొండ- మిన్నెకల్లు దగ్గర 200 గజాల హౌసింగ్ ప్లాట్లు ఖరీదు 7లక్షల 20 వేలు ఒకేసారి చెల్లిస్తే 1 సం॥ తరువాత బోనస్‌గా 90వేలు రూ॥ మరియు రిజిస్ట్రేషన్ ఫ్రీ. Cont: 83411 83101.

బందరురోడ్డు కంకిపాడు బైపాస్‌కి దగ్గరగా 250 గ॥ ఉడా లేఅవుట్ ప్లాట్లు & నెప్పల్లిలో N/E 295 గ॥ కేసరపల్లి హైవేకి దగ్గరగా 211 గ॥ అమ్మకం. ✆ 98663 53335.

గొల్లపూడి తక్షణ ఇంటి నిర్మాణానికి అనువైన ఉడా ప్లాట్లు 150 గ॥ 48 లక్షలు, 160 గ॥ - 50 లక్షలు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు కొరకు సంప్ర: 97041 13343.

తక్కువ ధరకే రాజధానికి 2 KM లో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అన్ని ప్రభుత్వ అనుమతులతో టీడ్రోస్ కాలనీలో 140, 280 గ॥ స్థలాలు అమ్మకం. ఉచిత, ఇళ్ళు ఆనుకొని. ✆ 92475 88612.

నున్న దగ్గర అడవినెక్కలం గ్రామంలో కుశలవ నగర్ కాలనీలో, ఇళ్ళ మధ్యన 22 సెంట్లు విడిగా/ మొత్తంగా అమ్మకం. సెంటు లక్ష 25 వేలు, మాదలవారిగూడెంలో చ॥గ॥ 4,200/-. ✆ 83090 94588.

AP రాజధానిలో SRM, VIT యూనివర్సిటీలకు చేరువలో CRDA అప్రూవల్‌తో 114 ఎ. గేటెడ్ కమ్యూనిటీ "శ్రీసిటీ" లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌కై సంప్ర: 094904 50177.

పెదరికి 13కి॥, జి.కొండూరు కన్వర్టర్ కట్టిన 40 అ॥ రోడ్ల వెంచర్‌లో 154 చ॥గ॥ - 300 చ॥గ॥ వరకు గుడ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు చ॥గ॥ 3600/- ✆ 88856 12341.

ఆంధ్రరాజధాని అమరావతికి 5kms దూరంలో CRDA అప్రూవల్ ఎక్స్‌ప్రెస్ హైవే & IRR ఆనుకొని వెంచర్లు కలవు. బ్యాంక్ లోన్ కలదు. ✆ 9951365143

కొలంకొండ మెయిన్‌రోడ్డు "E/F 150 చ.గ. రెండు స్థలాలు ఇళ్ళమధ్య ప్రక్కప్రక్కన కలవు. విడిగా/మొత్తంగా అమ్మకం కలవు. చ॥గ॥ రూ. 6,500 ✆ 80087 83669.

భవాని R/E వారి పాముర్రు, కంకిపాడు, నిమ్మకూరు, తరకటూరులలో బందరురోడ్డుని ఆనుకుని ఇంటి నిర్మాణమునకు అనువైన ప్లాట్లు అతితక్కువ ధరలకే కలవు. ✆ 81257 77878, 73967 87071.

TO-LET

బ్రాహ్మణ ఇల్లు అద్దెకు మాచవరం SRR సెంటర్ వద్ద 4 గదులపోర్షన్ (బ్రాహ్మణులకు/ వైశ్యులకు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. ✆ 2431404, 94907 54400.

బందరురోడ్డు టైమ్‌హాస్పిటల్ వెనుక తులసీనగర్ నందు అన్ని వసతులతో, నార్త్ ఈస్ట్ ఫేసింగ్‌తో 3 B/R ఫ్లాట్ అద్దెకు కలదు. ✆ 98495 45117, 94901 13583.

Near DV Manor Hotel 2000 S.Ft, 1000 S.Ft GF, 1000 S.Ft FF, 2000 S.Ft SF, 3000 S.Ft (Furnished) Available for Office/ Godown/ Coaching Centres. ✆ 82473 17354.

కనకదుర్గమ్మ వారధి దాటిన తర్వాత తాడేపల్లి, పాతూరు రోడ్డు, అతిధి ఎన్‌క్లేవ్ నందు 3 B/R ఫ్లాట్ వుడ్‌వర్క్, కార్‌పార్కింగ్, జనరేటర్‌తో అద్దెకు కలదు. ✆ 91107 46843.

ఎనికేపాడు KVR కాలనీలో 3 BHK సూపర్ లగ్జరీ డీలక్స్ 2000 S.Ft. 2nd ఫ్లోర్ E/F లిఫ్ట్ & కార్ పార్కింగ్‌తో ఎంప్లాయిస్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 98499 47474.

పోరంకి, సాలిపేటరోడ్, చైతన్య కాలేజ్ దగ్గర, S.V.G. నందు ఇండిపెండెంట్‌హౌస్ 2 B/R (No 21). కార్‌పార్కింగ్, గేటెడ్ కమ్యూనిటీ అద్దెకు ✆ 94411 92128, 2555171.

సిద్ధార్థనగర్, SBI కాలనీ, నెం.1, D.No: 60-25-8లో గ్రౌండ్‌ఫ్లోర్ 2 B/R, కార్‌పార్క్ సౌకర్యం. 24 గం॥ నీటి వసతి Govt/ బ్యాంకు ఉద్యోగస్తులకు ప్రాధాన్యత. ✆ 94401 83449.

COMMERCIAL

విజయవాడ, 1 టౌన్ హిందూ హైస్కూల్ దగ్గర, శింగరాజువారి వీధిలో గ్రౌండ్ ఫ్లోర్ 2600 చ॥అ॥లు, 1వ అంతస్థులో 2800/- చ॥అ॥ గలది అద్దెకు. ✆ 87122 32323.

3500 S.Ft. For Rent

విజయవాడ బందరురోడ్డు కళానికేతన్ ప్రక్కన కమర్షియల్ కాంప్లెక్స్‌నందు 3500 S.Ft. గల 5th ఫ్లోరు Plug and Playతో కార్పొరేట్ ఆఫీసులకు అద్దెకు.

☎ 95053 31020

VJA, 1 టౌన్, రమణయ్య కూల్‌డ్రింక్స్ దగ్గర 1200 చ॥అ॥ ఫస్ట్‌ఫ్లోర్ C&F ఏజన్సీ/ మెడికల్/ ఆఫీస్, ఎలక్ట్రికల్ ఏజన్సీలకు అద్దెకు ✆ 98853 22721.

VJA, చిట్టినగర్, కలరాహాస్పటల్ ఎదురు, 30 చ.గ. గ్రౌండ ఫ్లోర్, షాపులు/ ఆఫీసులకు అద్దెకు. కొప్పురావూరి ప్రసాదరావు ✆ 92478 51351.


MORE CLASSIFIEDS ON PAGE 13

ఏడు దశాబ్దాల స్వాతంత్ర్య దినోత్సవ శుభవేళ... భారతదేశ చరితార్థులు

Esd. Special Feature

ఉప్పెనలా సమరం

స్వాతంత్ర్య సంగ్రామంలో కృష్ణా జిల్లా



"సత్యం ఒక్కటే జీవితాన్ని సన్మార్గంలో తీసుకొని వస్తుంది"

- మహాత్మగాంధీ

హనుమాన్‌జంక్షన్: భారత జాతీయ కాంగ్రెస్ 1885లో స్థాపించే నాటికే కృష్ణా జిల్లాలో తగినంత రాజకీయ, సామాజిక చైతన్యాలు వికసించాయి. అప్పట్లో కృష్ణా జిల్లా అంటే ఇప్పటి పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు కలిపి ఉండేవి. 1904లో గుంటూరు జిల్లా విడిపోయింది. 1925లో పశ్చిమ గోదావరి జిల్లా ఏర్పడింది. 1970లో గుంటూరు జిల్లా నుంచి ప్రకాశం విడిపోయి ప్రస్తుతమున్న జిల్లా స్వరూపాలు ఏర్పడ్డాయి. 1885 కాంగ్రెస్ ఆవిర్భావ సభలో కృష్ణాజిల్లా నుంచి సింగరాజు వెంకట సుబ్బారాయుడు ప్రతినిధిగా పాల్గొన్నారు. 1891 కాంగ్రెస్ సభలో ఆయనతో పాటు శనగవరపు రామస్వామి పాల్గొన్నారు. అయ్యదేవర కాళేశ్వరరావు, గొల్లపూడి సీతారామశాస్త్రి, గాడిచర్ల హరిసర్వోత్తమరావు 1905లో విద్యార్థి మహాసభ నిర్వహించి వందేమాతరం ఉద్యమంలో కృష్ణాగళం కలిపారు.



"సమయానికి కొలమానం సంవత్సరాలు గడిచిపోవడం కాదు. కానీ ఆ కాలంలో మనం ఏం చేశాం, ఎలా ఉన్నాం ఏం సాధించమన్నది ముఖ్యం"

- జవహర్‌లాల్ నెహ్రూ



"మనిషి విజ్ఞానం పొందితేనే వికాసవంతుడవుతాడు".

- చంద్రశేఖర్ ఆజాద్



"స్వాతంత్ర్యం నా జన్మసిద్ధ అధికారం, దానిని సాధించేందుకు ఏదైనా చేస్తాను".

- లోకమాన్య బాలగంగాధర్ తిలక్



"దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు, పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి"

- బి.ఆర్. అంబేద్కర్



"నాకు మీ రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను".

- సుభాష్ చంద్ర బోస్



"జీవితాన్ని ప్రేమిస్తాం మరణాన్నీ ప్రేమిస్తాం మేం మరణించి ఎర్రపూల వనంలో పూలై పూస్తాం, ఉరికంబాన్ని ఎగతాళి చేస్తాం, నిప్పురవ్వల మీద నిదురిస్తాం"

- భగత్‌సింగ్



"ఏ ప్రభుత్వమైతే అమాయకులైన ప్రజలపైన దాడి జరుపునో ఆ ప్రభుత్వం నాగరిక ప్రభుత్వం అనబడదు".

- లాలా లజపతిరాయ్



"ఒక దేశం గొప్పదనం దానిలో అంతర్లీనమైన ప్రేమ, త్యాగాల ఆదర్శాలే దాని స్ఫూర్తి".

- సరోజినీ నాయుడు

1906లో ముట్నూరి కృష్ణారావు ఆహ్వానం మేరకు బిపిన్ చంద్రపాల్ ఆంధ్ర ప్రాంతంలో పర్యటించి ఆయన చేసిన ప్రసంగాలు అప్పటి కృష్ణా తీరంలోస్వాతంత్ర్య కాంక్షను మొలకలెత్తించాయి. 1908లో స్థాపించిన బెజవాడ డివిజినల్ కాంగ్రెస్ కృష్ణా జిల్లా స్వాతంత్ర్యోద్యమానికి గట్టి పునాదులు వేసింది. 1916లో అనిబీసెంటు ఆధ్వర్యంలో జరిగిన హోంరూల్ ఉద్యమంలో బెజవాడ యువత చురుకుగా పాలుపంచుకుంది. అదే సంవత్సరం అనీబీసెంటు బెజవాడలో పర్యటించిన గుర్తుగా బీసెంటురోడ్డుకు నామకరణం జరిగింది. 1919. ఏప్రిల్ 6న అయ్యదేవర కాళేశ్వరరావు నాయకత్వంలో బెజవాడ పౌరులు కృష్ణానదిలో స్నానం చేసి సత్యాగ్రహదీక్షబూనారు. 1920లో మాంటేగు ఛెమ్సుఫర్డు సంస్కరణలకు వ్యతిరేకంగా గాంధీజీ పిలుపు మేరకు గులాం మొహియుద్దీన్ తన మేజిస్ట్రేటు పదవిని త్యజించారు. అయ్యదేవర కాళేశ్వరరావు, గంపలగూడెం కుమారరాజా, కానూరి వెంకట చలపతయ్య శాసనసభకు దాఖలు చేసిన నామినేషన్లను ఉపసంహరించుకున్నారు.. 1930లో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో కృష్ణా జిల్లా చురుకుగా పాలుపంచుకుంది. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో జిల్లాలోని ప్రధానగ్రామాల్లోని పాలుపంచుకున్నాయి. ప్రథమశ్రేణి నాయకులను ప్రారంభంలోనే అరెస్టు చేసినా చివరవరకూ ఉద్యమం ఉప్పెనలా సాగింది.



తిరువూరు మండలం గానుగపాడు ప్రధాన కూడలిలో ఉన్న ఈ భవనం ప్రస్తుతం గ్రామచావిడిగా కొనసాగుతోంది. కొన్ని సందర్భాల్లో మాత్రమే ఇక్కడ సమావేశాలు నిర్వహిస్తుండగా, పూర్తిస్థాయిలో వినియోగించటం లేదు. బ్రిటీష్ పాలకుల హయాంలో ఇది నిర్మించారు. ఠాణాగా కొంతకాలం పాటు వినియోగించారనే ప్రచారం ఉంది. చరిత్రాత్మక ప్రాధాన్యం ఉన్న ఇలాంటి భవనాలను సంరక్షించుకుంటే చరిత్ర చిహ్నంగా చిరకాలం నిలిచి ఉంటుంది.

మీకు తెలుసా?

తిరువూరు మండలం గానుగపాడు గ్రామానికి ప్రారంభంలో ఉన్న ఈ భవనం స్వాతంత్ర్య సంగ్రామం, రజాకార్ల ఉద్యమం సమయంలో ఈ ప్రాంతంలో కేంద్ర బిందువుగా నిలిచింది. సరిహద్దులో తనిఖీలు నిర్వహించటానికి వీలుగా అప్పట్లో నాకాబందీగా పిలిచే చెక్‌పోస్టును ఈ భవనంలో కొనసాగించారు. ఎంతో చరిత్ర ఉన్న ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి నామరూపాల్లేకుండా పోయింది. చరిత్రకు చిరునామాగా నిలిచే ఈ భవనానికి మరమ్మతులు చేపట్టి సజీవంగా నిలపాల్సి ఉంది.





స్వతంత్రోద్యమంలో కీలకంగా వ్యవహరించిన కృష్ణామండలం

మహాత్ముడు నడయాడిన నేల

తిరువూరు, న్యూస్‌టుడే

ఇప్పటి కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలను నాడు కృష్ణా మండలంగా పిలిచేవారు. ఇది స్వతంత్ర్య పోరాటాలకు పుట్టినిల్లు కావటం విశేషం. 1885లో భారత జాతీయ కాంగ్రెస్ పుట్టుకతో ప్రారంభమైన జాతీయ మహోద్యమంలో, స్వాతంత్ర్య సంగ్రామంలోనూ కృష్ణా మండలం అగ్రశ్రేణిగా నిలిచింది. 20వ శతాబ్దం ఆరంభంలో కృష్ణా మండలంలో జాతీయోద్యమానికి బీజం పడింది. ఆంధ్రదేశంలో పునర్వికాస శకానికి దారితీసిన పత్రిక ప్రచురణ, గ్రంథాలయోద్యమం, సాంఘిక సంస్కరణోద్యమం, సహకారోద్యమం, జాతీయ నాటక సమాజాలు, ఖద్దరు ఉద్యమం, అంటరానితనం నిర్మూలన వంటివి బెజవాడ, బందరు కేంద్రంగా జరిగాయి. యావత్ ఆంధ్ర దేశాన్ని ఉర్రూతలూగించిన 1921 ఏప్రిల్ 1న విజయవాడలో జరిగిన ఏఐసీసీ సమావేశంలో అనేక చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. మన జాతీయ పతాకానికి మూలమైన త్రివర్ణ పతాకాన్ని తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపకల్పన చేయగా, మహాత్మాగాంధీ కొద్ది మార్పులతో భారత జాతీయ కాంగ్రెస్ జెండాగా అంగీకరించటం ఈ సమావేశంలోనే జరగటం తెలుగుజాతికి గర్వకారణం. అంతేకాకుండా తిలక్ నిధి పేరిట రూ.కోటి స్వరాజ్య నిధి వసూలు చేయాలని, కాంగ్రెస్‌లో కోటి మంది సభ్యులను చేర్పించాలని, 20 లక్షల రాట్నాలతో ఖద్దరు ఉద్యమాన్ని అభివృద్ధి చేయాలని, మద్యపాన వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించాలనే కీలక నిర్ణయాలు ఇక్కడే జరిగాయి. ఆంధ్ర నాయకులు టంగుటూరి ప్రకాశం, కొండా వెంకటప్పయ్య, పట్టాభి సీతారామయ్య, బులుసు సాంబమూర్తి, దువ్వూరి సుబ్బమ్మ, గద్దె రంగయ్యానాయుడు సమావేశంలో జరిగిన చర్చలో పాల్గొన్నారు.



ఖద్దరు సంఘానికి విరాళాల సేకరణ

ఖద్దరు సంఘానికి విరాళాలు సేకరించే నిమిత్తం 1929 ఏప్రిల్ 14న గాంధీ బందరు నుంచి బయల్దేరి నిడుమోలు, చినముత్తేవి, పెదపూడి, బార్లపూడి, కూచిపూడి, కొత్తపల్లి గ్రామాల మీదుగా ఘంటశాల చేరారు. రూ.600కు పైగా విరాళాలను సేకరించారు. మహిళలు బంగారు ఆభరణాలను అందజేశారు. తరువాత దేవరకోట, చల్లపల్లి గ్రామాల్లో నూ గాంధీ పర్యటించారు. కోడూరులో వేలాది మంది నిరీక్షిస్తున్న విషయం తెలుసుకున్న గాంధీ విశ్రాంతి తీసుకోకుండానే ఆ గ్రామాన్ని సందర్శించి, అక్కడి నుంచి అవనిగడ్డకు చేరుకున్నారు. 1920 ఆగస్టు 1న విజయవాడలో జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమం సభలో మహాత్మాగాంధీ ప్రసంగించారు.

దివి తాలుకాలో యాత్ర

గాంధీ తన బృందంతో కలిసి 1933 డిసెంబర్ 17న బందరు నుంచి దివి తాలుకాలో హరిజన యాత్ర చేపట్టారు. ఆ రాత్రికి చల్లపల్లి చేరుకున్నారు. ఘంటశాలలో జరిగిన దేవాలయ హరిజన ప్రవేశాన్ని గాంధీ తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించి, ప్రశంసించారు. గాంధీ పర్యటన సందర్భంగా పలువురు తమ పిల్లలతో పాదాభివందనం చేయించారు. అప్పట్లో మహాత్ముడు చేపట్టిన ఈ యాత్రకు విశేష స్పందన లభించింది. హరిజనులతో మంచి నీరు తోడించి తాను తాగి, మిగిలిన వారితో తాగించారు. దీంతో అప్పటి వరకు పల్లెల్లో ఉన్న కట్టుబాట్లకు కొంత వరకు వెసులుబాటు లభించింది. ప్రస్తుతం మచిలీపట్నంలోని కోనేరు సెంటర్ ఉప్పు సత్యాగ్రహాలకు, క్విట్ ఇండియా ఉద్యమానికి, జాతీయ పతాకావిష్కరణలకు, స్వాతంత్ర్యోద్యమ ప్రచార సభలకు కేంద్రస్థానమై విరాజిల్లింది.

'బందరు ఆంధ్రజాతీయ కళాశాల అనే మహా విద్యాసంస్థలో రెండురోజుల పాటు ప్రశాంతంగా గడిపాను. చదువుల తల్లి కొలువైన ఏజే కళాశాలలో ఉరకలెత్తే ఉత్సాహంతో స్వరాజ్యసాధకులు పోరాటానికి సంసిద్ధులై ఉండటాన్ని నేను ప్రత్యక్షంగా వీక్షించాను. ఈ రెండు రోజులు నాకు పండగ దినాలు. ఈ రోజులను నేను ఎప్పటికీ మరువలేను. జాతీయ కళాశాలను గురించి నేను ఊహించుకున్న భావాలను ప్రత్యక్ష్యంగా చూసి గొప్ప అనుభూతికి లోనయ్యాను. ఈ జాతీయ కళాశాల పుణ్యక్షేత్రంగా భాసిల్లుతోంది. ఎక్కడ చూసినా ఒక క్రమపద్ధతి, త్యాగనిరతి, సౌశీల్యం వంటివి మూర్తీభవించినట్లు కనిపిస్తోంది. ఈ కళాశాలను త్యాగమూర్తులు నిర్వహించుచున్నారు. ఈ సరస్వతీ నిలయం బందరులో నెలకొల్పడం బందరు పట్టణ వాసుల పూర్వజన్మసుకృతమని నేను భావిస్తున్నాను. ఈ కళాశాలను కనులారగాంచే భాగ్యం దక్కినందుకు భారతీయుడినైన నేను గర్విస్తున్నాను'. - మచిలీపట్నంలో మహాత్ముడు అన్నమాటలివి..



స్వాతంత్ర్య పోరాటంలో బందరుకు ప్రత్యేకస్థానం

పోరాటయోధులు.. భరతమాత ముద్దుబిడ్డలు

భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్య సంగ్రామం ఓ మహోజ్వల ఘట్టం. దాదాపు రెండు వందల ఏళ్ల పాటు పరాయిపాలనలో మగ్గిన దేశాన్ని విముక్తి చేసి భరతమాత దాస్య శృంఖలాలను తొలగించి స్వేచ్ఛాగీతిక ఆలపించేలా చేసిన స్వరాజ్య పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తి ప్రదాయకం. ఎంతో ఘనచరిత కలిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో అనేక కీలకోద్యమాలకు ఊపిరిలూదిన బందరు చరిత సదాస్మరణీయం. స్వరాజ్యసాధనకు దేశం కోసం సర్వం త్యాగం చేసిన అమరులకు అంజలి ఘటిస్తూ నేటి పంద్రాగస్టు సందర్భంగా 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం.

న్యూస్‌టుడే-పోర్టురోడ్డు(మచిలీపట్నం)

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో బందరుకు సుస్థిర స్థానం ఉంది. ఎందరో వీరులను కన్న వీరగడ్డ బందరు. హోం రూల్ ఉద్యమం, ఉప్పుసత్యాగ్రహం, సహాయనిరాకరణ, క్విట్ ఇండియా వంటి ఎన్నో పోరాటాల్లో కీలక వేదికగా భాసిల్లిన పోరుగడ్డ బందరు. ఆంగ్లేయుల తూటాలకు ఎదురొడ్డి స్వరాజ్యసాధన కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించినట్టి గొప్ప దేశభక్తులకు జన్మనిచ్చిన జనయిత్రి బందరు. చదువులకు పుట్టినిల్లుగా విలసిల్లుతూ చారిత్రక కళాశాలల స్థాపన ద్వారా ఎందరో మేధావులను దేశానికి అందించిన దివ్యధాత్రి.

ఆంధ్రజాతీయ కళాశాల ఆవిర్భావం.. మహోజ్వల ఘట్టం..

బందరు చరిత్రలో ఆంధ్రజాతీయ కళాశాల ఆవిర్భావం అనేది ఓ మహోజ్వల ఘట్టంగా నిలిచిపోతుందనడంలో సందేహం లేదు. మచిలీపట్నం చరిత్రలో త్రిమూర్తులుగా ఖ్యాతిగడించిన కోపల్లె హనుమంతరావు, ముట్నూరి కృష్ణారావు, భోగరాజు పట్టాభిసీతారామయ్య వంటి త్యాగధనుల ఆకాంక్షతో, బాపూజీ కలల పంటగా 1907 మార్చి 27వ తేదీన 'దేశభక్త' బిరుదాంకితులు కొండా వెంకటప్పయ్య చేతుల మీదుగా స్థాపించిన ఆంధ్రజాతీయ కళాశాల బందరు వైభవానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. సంపన్న కుటుంబానికి చెందిన కోపల్లె తన యావదాస్తిని త్యజించి కళాశాలకు రాసిచ్చి ఉదారస్వభావాన్ని చాటుకొని మొట్టమొదటి ప్రధానాచార్యుడిగా సేవలందించడంలో సఫలీకృతులయ్యారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, మహామహులు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, ప్రమోద్‌కుమార్ చటర్జీ వంటి ఎందరో ఆచార్యులుగా సేవలందించి విద్యార్థుల్లో స్వరాజ్యకాంక్షను పురిగొల్పడంలో కృతకృత్యులయ్యారు.



బందరు కోనేరు సెంటర్

దేశమాత రుణం తీర్చుకోవాలి..

విజయమో వీరమరణమో అన్న జాతిపిత బాపూజీ
ఈ దేశపు అణువణువూ నారక్తమేనన్న నేతాజీ
స్వరాజ్యము నా జన్మహక్కన్న తిలక్
స్వాతంత్ర్యం నా ఆశయం..పోరాటమే
నా ఊపిరన్న అల్లూరి
కాల్చరా..దమ్ముంటే...అంటూ గుండెనెగదోసి
తుపాకీ గుండును తుత్తునీయలు చేసిన
ఆంధ్రకేసరి టంగుటూరి
ఒక్కరా..ఇద్దరా..పదుగురా..నూర్గురా
వేలాది మంది వీరులు.. భరతమాత ముద్దుబిడ్డలు
తెల్లవాడు హింసతో చేస్తున్న ధ్వంసరచనపై
పరమహంసలై
పులులై, సింహాలై, గండ్రగొడ్డళ్లై, పిడికొడవళ్లై గర్జించగా చీకటి తొలగిపోయింది
వెలుగు..వెలుగు..అంతటా వెలుగు నవ్వింది
భరతమాత మనసారా నవ్వింది.. దాస్యశృంఖలాలు తెంచుకొని
స్వేచ్ఛగా నడిచింది.. స్వాతంత్ర్యపు మధురక్షణాన
బిడ్డల త్యాగఫలాన్ని కని నిండుగా..మెండుగా గర్వించింది
దేశం కోసమే ఈ దేహము.. దేశసంక్షేమమే మన ఊపిరి
స్ఫూర్తి మనది కావాలి.. అదే మననం కావాలి
దేశసేవలో ఒక్క క్షణమైనా
మనం..మనం కదిలి మన తల్లి రుణం తీర్చుకోవాలి



-రుద్రపాక జితేంద్రకుమార్, తెలుగు అధ్యాపకుడు, కేబీఎన్ కళాశాల, విజయవాడ

అక్షరస్ఫూర్తి.. చైతన్యదీప్తి

దేశచరిత్రలో స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం సాగించిన దేశభక్తుడు కొండా వెంకటప్పయ్య బందరు వేదికగా నడిపిన 'కృష్ణాపత్రిక' అనేది అప్పట్లో ఓ సంచలనం. ఎందరో విప్లవ రచయితలు, మేధావులు కలిసి వెంకటప్పయ్య సారథ్యంలో నడిపించిన కృష్ణాపత్రిక కేవలం బందరు వాసులకే కాకుండా అనేక మంది భారతీయులకు విప్లవజ్వాలను రగిలించిన ఆంగ్లేయులకు సింహస్వప్నంగా నిలిచింది. వెంకటప్పయ్య అనంతరం పత్రికా సారథిగా వ్యవహరించిన కృష్ణారావు పంతులు కాలంలో పత్రిక ప్రాశస్త్యం పతాకస్థాయి చేరి ఆంగ్లేయుల గుండెల్లో నిదురించిందనడంలో సంశయం లేదు. కొండా వెంకటప్పయ్య, కోపల్లె, పట్టాభి, ముట్నూరి, వీరరాఘవయ్య, సూరిశాస్త్రి వంటి త్యాగధనులు బందరును వేదికగా చేసుకునే పోరాటాన్ని సాగించారు. బందరుకు చెందిన తోట నర్సయ్యనాయుడు అనే గొప్ప దేశభక్తుడు ఆంగ్లేయుల లాఠీదెబ్బలకు ఓర్చి వీరోచిత పోరాటం చేసి కోనేరుసెంటరుపై జాతీయపతాకాన్ని ఎగురవేసి చరిత్ర పుటలపై బందరు కీర్తిని సువర్ణాక్షరాలతో లిఖించారు.

మహాత్ముడి మన్ననలు అందుకున్న భూమి..



ఆంధ్ర జాతీయ కళాశాలలో బాపూ రాకకు గుర్తుగా ఏర్పాటుచేసిన విగ్రహం

బాపూజీ కలల పంటగా 1907లో స్థాపించిన ఆంధ్రజాతీయ కళాశాల అనతికాలంలోనే ఎదిగి గాంధీజీ దృష్టిని సైతం ఆకర్షించింది. స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా మహాత్ముడు చేపట్టిన జిల్లా పర్యటన సందర్భంగా 1921 ఏప్రిల్4, 5వ తేదీల్లో ఆంధ్ర జాతీయ కళాశాలను సందర్శించడం బందరు చరిత్రలో మరపురాని మధురఘట్టంగా నిలిచిపోతోంది. కళాశాలను సందర్శించిన బాపూ తనను తాను మరచిపోయేంతగా ఇక్కడ ప్రజల స్వాతంత్ర్య జిజ్ఞాసను చూసి మురిసిపోయారు. బాపూజీతో పాటు లాల్‌బాల్‌పాల్ త్రయంలో ముఖ్యుడైన బిపిన్‌చంద్రపాల్ బందరును దర్శించి ఎన్నో విప్లవ పూరిత ప్రసంగాలు చేసి యువతతో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చారు.



పోరాటాలకు వేదికగా నిలిచిన గడ్డ..



ఉప్పుసత్యాగ్రహం స్మారకంగా చిన్నాపురంలో ఏర్పాటుచేసిన స్థూపం

1935లో గాంధీజీ ఆదేశానుసారం నిర్వహించిన దండి ఉప్పుసత్యాగ్రహంలో బందరుకు ప్రధాన భాగస్వామ్యం వహించి శాశ్వత కీర్తినార్జించింది. గాంధీజీ దండియాత్రలో ఆయన వెన్నంటి ఉన్న బందరుకు చెందిన ఎర్నేని సుబ్రహ్మణ్యం దండియాత్రను ముగించుకొని వచ్చి మచిలీపట్నంలోని చిన్నాపురంలో ఉప్పుసత్యాగ్రహం నిర్వహించడం ద్వారా ఆంగ్లేయులపై దండయాత్రనే చేశారనడంలో అతిశయోక్తి లేదు. గ్రామంలో నిర్వహించిన ఉప్పు సత్యాగ్రహంలో ఎంతో చక్కగా అందరినీ ఆశ్చర్యచకితులను చేసేలా ప్రసంగించారు. ఆయన మాటల స్ఫూర్తితో మచిలీపట్నం వాసుల్లో అనేకులు ఉప్పు అమ్మేందుకు సంకల్పించుకున్నారు. వీరందరికీ సారథ్యం వహించిన సుబ్రహ్మణ్యం 'దండి' నుంచి తీసుకువచ్చిన ఉప్పును ముందుగా తానే కోనేరు సెంటరులో అమ్మారు. తర్వాత పలువురు ఉప్పు అమ్మారు.

గుడివాడలో దాక్కొన్నా..

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే

స్వాతంత్ర్య పోరాట పిలుపునందుకొని ఎందరో యువకులు స్వరాజ్య సంగ్రామ రంగంలోకి దూకి ప్రాణాలర్పించారు. మరికొందరు జైలుపాలయ్యారు. ఇంకొందరు ఆంగ్లేయుల లాఠీ దెబ్బలకు బలయ్యారు. ఇలా ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పట్లో బందరుకు చెందిన యువకులు పెక్కు సంఖ్యలో స్వరాజ్యపోరాటంలో పాల్గొన్నారు. అలా పాల్గొన్నవారిలో ఇప్పుడు సజీవుడిగా ఉన్నది మాత్రం మచిలీపట్నం చిలకలపూడికి చెందిన **కొండపల్లి పాండురంగారావు** అనే స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన స్వాతంత్రోద్యమ సమయంలో జరిగిన సంఘనటలను, ఎదుర్కొన్న ఇబ్బందులను 'న్యూస్‌టుడే'కు వివరించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

అవి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటాలు జరుగుతున్న రోజులు. నేను గాంధీజీ పిలుపునందుకొని స్వాతంత్ర్య సంగ్రామంలోకి దూకాను. చిన్నాపురంలో సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో మేమంతా పాల్గొన్నాం. జెండా వీరుడు తోట నర్సయ్యానాయుడు మాతోపాటే ఉద్యమంలో పాల్గొన్నారు. ఆయనతో నేను అత్యంత సన్నిహితంగా ఉండేవాడిని. ఎక్కడికెళ్లినా అందరం కలిసే వెళ్లేవాళ్లం అందరికీ స్వరాజ్యస్థాపనే ధ్యేయమన్న భావజాలాన్ని నూరిపోస్తూ ఉండేవాళ్లం. పోలీసులు మేము ఎక్కడికెళితే అక్కడ అరెస్టులు చేసి లాకప్‌కు తరలించేవారు. కొద్దిరోజుల తర్వాత విడిచిపెట్టేవాళ్లు. చిన్నాపురంలో జరిగిన ఉద్యమంలో మాత్రం పోలీసులు మా మీద ఉక్కుపాదం మోపారు. నన్ను ఓ పోలీసు అధికారి బూటుకాలుతో తన్ని వేలు విరగ్గొట్టిన సంఘటన ఇప్పటికి గుర్తుకొస్తుంది. మేం ఎవరికీ కనపడకుండా కొన్ని రోజులు ఉండాలని జాతీయనాయకుల నుంచి ఆదేశాలు అందాయి. నర్సయ్యానాయుడు మాత్రం దేనికీ లొంగని మనస్తత్వం కలవారు. ఆరోజు నాకు బాగా గుర్తుంది. చిన్నాపురంలో సత్యాగ్రహం చేసిన అనంతరం సుబ్రహ్మణ్యం ఉప్పు విక్రయించారు. అదే స్ఫూర్తితో నర్సయ్యానాయుడు కోనేరుసెంటరుపై జెండా ఎగురవేయాలని సంకల్పించారు. మేము ఎంత వారిస్తున్నా వినకుండా ఆంగ్లేయులు లాఠీలతో ఒళ్లంతా జల్లెడ చేస్తున్నా లెక్కచేయకుండా ఆయన జెండాను ఎగురవేశారు. యావత్‌బందరు ప్రజానీకం ఒక్కటై జయహో.. భారత్, జయహో గాంధీజీ అని నినదించిన సంఘటన తలచుకుంటే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. అదే స్ఫూర్తితో దాదాపు 17 సంవత్సరాల మేమంతా నాయకులకు వేగులుగా పనిచేయడం, సమాచారం చేరవేయడం, స్వయంగా పోరాటాల్లో పాల్గొన్నాం. స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ మేమంతా దాక్కొని ఉన్నాం. నేను గుడివాడ పట్టణంలో తలదాచుకున్నాను. ఈ శుభవార్త నా చెవిన పడగానే పట్టరాని సంతోషంతో బందరుకు చేరుకున్నాను. బందరు ప్రజానీకమంతా ఒక్కటై కోనేరుసెంటరులో జెండాను ఎగురవేసి ఆనందంతో ఉప్పొంగిపోయాం. ఆ తర్వాత కాలంలో ప్రభుత్వం నేను చేసిన సేవలను గుర్తించి మాకందరికీ కలిపి మాజీ రాష్ట్రపతి ప్రతిభాపాటిల్‌తో సన్మానం చేయించారు.





మాజీ రాష్ట్రపతి ప్రతిబాపాటిల్‌తో పాండురంగారావు

ప్రతి ఏడాది పంద్రాగస్టు వేడుకలకు నన్ను ఆహ్వానించి సత్కారం చేయడాన్ని నాకు భరతమాత ప్రసాదించిన అదృష్టంగా భావిస్తానని పాండురంగారావు అన్నారు.

పింగళి సేవలు నిరుపమానం..

చారిత్రక బందరుతో పింగళి వెంకయ్యకు అవినాభావ సంబంధం ఉంది. నేటి బెల్ కంపెనీగా బాసిల్లుతున్న ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీలో పనిచేసిన వెంకయ్య. ఆంధ్రజాతీయ కళాశాలలో ఎన్నో సంవత్సరాలు అధ్యాపకుడిగా సేవలందించారు. ఆయన స్వగ్రామమైన భట్లపెనుమర్రుతో కంటే బందరుతో ఆయనకున్న అనుబంధమే ఎక్కువని చారిత్రక ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి. త్రివర్ణపతాకాన్ని రూపకల్పన చేసింది కూడా బందరులోనే కావడం విశేషం. ఇక్కడ రూపొందించిన జెండానే పింగళి మహాత్ముడికి విజయవాడలో చూపించి ఆయన ఆమోదం పొందడం చరిత్రలో ఓ ముఖ్యఘట్టంగా చెప్పుకోవచ్చు. జెండా రూపకర్తగా, అధ్యాపకుడిగా పింగళి వెంకయ్య అందించిన సేవలకు ప్రతిఫలంగా మచిలీపట్నంలోని ఆంధ్రజాతీయ కళాశాల సమీపంలోని ఓ వీధికి పింగళి వెంకయ్య వీధిగా నామకరణం చేసి పురప్రజలు పింగళి రుణాన్ని తీర్చుకున్నారు.





బందరులో పింగిళి వెంకయ్య జ్ఞాపకార్థం వీధికి ఏర్పాటుచేసిన పేరు

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

ప్రతిభ

'సంకల్పం నుంచి సిద్ధి వరకు' నినాదం ఎవరిది?

కరెంట్ అఫైర్స్

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా 'నావిక్' సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'సంకల్పం నుంచి సిద్ధి వరకు' అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్ హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉప రాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ – క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు 'సమృద్ధి' అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100
4) Rs.8,600 5) None of these



54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0.$

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

రోడ్డు ప్రమాదంలో విశ్రాంత ఉపాధ్యాయుడి మృతి

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక బైపాస్ రోడ్డులో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో విశ్రాంత ఉపాధ్యాయుడు దుర్మరణం చెందారు. స్థానిక పోస్టుబేసిక్ ఎయిడెడ్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తు పదవీ విరమణ చేసిన కేపీ ఆచార్యులు (78) సోమవారం సాయంత్రం వ్యక్తిగత పనిపై ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. ఆయన ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవటంతో తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది చికిత్స నిమిత్తం తిరువూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు.

భార్యను దూషించాడని తండ్రిపై దాడి
ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి

వణుదుర్రు (ముదినేపల్లి), న్యూస్‌టుడే: తన భార్యను తిట్టాడనే కోపంతో స్వయానా తండ్రిపై కర్రతో దాడి చేసిన ఘటనలో గాయపడిన తండ్రి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. వణుదుర్రు శివారు కొత్తపల్లి బీఎండీ ఛానల్ కాలవగట్టుపై నివాసం ఉంటున్న గంధం సత్తిరాజు (44) కాలవల్లో చేపలు పట్టుకుంటూ జీవిస్తున్నాడు. ఆదివారం ఇంటిలో నుంచి కోడలు వెంకటేశ్వరమ్మ బియ్యం తీసుకువెళ్తుండడంతో సత్తిరాజు దూషించాడు. రాత్రికి ఇంటికి వచ్చిన భర్త మారేషుతో మామ సత్తిరాజు తనను దూషించిన విషయాన్ని వెంకటేశ్వరమ్మ తెలిపింది. దీంతో కోపంతో తండ్రి వద్దకు వెళ్లిన మారేషు తన భార్యను ఎందుకు దూషించావని ప్రశ్నించడంతో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతోపాటు ఇరువురు మద్యం మత్తులో ఉండడంతో మారేషు కోపంతో కర్రతో సత్తిరాజు తల, కాళ్లపై దాడి చేసి గాయపరిచాడు. దీంతో రక్తంబాగా పోయి అపస్మారక స్థితిలో ఉన్న సత్తిరాజును సోమవారం ఉదయం 8గంటల సమయంలో అతని భార్య చల్లమ్మ ఆస్పత్రికి తీసుకువెళుతుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. చల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ రాజేంద్రప్రసాద్ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. హత్యగా కేసు నమోదు చేయగా గుడివాడ టౌన్ సీఐ దర్యాప్తు చేస్తున్నారు.


మృతిచెందిన సత్తిరాజు

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాన్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజెన్ డెసర్ట్ - ఎన్. యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్వేర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ రాధారాస్ బిహారీజీ మందిరం, జుహూ, ముంబాయి, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV: **ఉదయం:** 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

మా: **ఉదయం:** 07-00 మహా భారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎం.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO: **ఉదయం:** 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, **మధ్యాహ్నం:** 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, **సాయంత్రం:** 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **రాత్రి:** 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూల్డ్.

ఈటీవీ అన్నదాతలో...
రేపు ఉదయం 6.30 గం.లకు
1. వర్షాకాలంలో చేపల చెరువుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు
2. వేరుశనగను ఆశించే చీడపీడలు - నివారణ
3. కందిలో పోషకాల యాజమాన్యం, సస్యరక్షణ
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు



ఈటీవీ ఆంధ్ర ప్రదేశ్ జైకిసాన్‌లో...
నేటి సాయంత్రం 6.30 గంటలకు
1. వర్షాభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలు - ప్రణాళిక సిద్ధం చేసిన సర్కార్
2. లాభాలు తెచ్చిన దానిమ్మ- కరవులో ఉపశమనం పొందిన కడప రైతులు
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

చేపల పెంపకంలో జాగ్రత్తలు

వర్షాకాలంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపల చెరువుల నీటి గుణాలలో మార్పులు ఆకస్మికంగా చోటు చేసుకుంటాయి. వరుసగా రెండు, మూడు రోజుల పాటు మబ్బులుగా ఉండి, వర్షం కురుస్తున్నప్పుడు చెరువుల్లో ఆక్సిజన్ లోపం ఏర్పడి, ప్లవకాలు హఠాత్తుగా చనిపోవడం, పి.హెచ్. తగ్గడం వలన చేపలు ఒత్తిడికి గురయి వ్యాధుల బారినపడి అధిక సంఖ్యలో చనిపోతాయి. చేపల పెంపకదార్లు ఈ పరిస్థితులను గమనించి కొన్ని మెలకువలను పాటించి నష్టాలను తగ్గించుకోవచ్చు.

★ మబ్బులుగా ఉండి వర్షం కురుస్తున్నప్పుడు. సూర్యరశ్మి తగ్గిపోవడం వలన చేపల చెరువుల్లో నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్ లోటు ఏర్పడి రాత్రిపూట, తెల్లవారుజామున అధిక సంఖ్యలో చేపలు చనిపోవడం, గట్ల వెంబడి నీటిపై తిరగడం గమనించవచ్చు. నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్ పరిమాణం 2 పి.పి.యం కన్నా తగ్గినట్లయితే చేపలు అధిక సంఖ్యలో ఒక్కసారిగా చనిపోతాయి. 4 పి.పి.యం కన్నా తక్కువ ఉంటే చేపలు చనిపోక పోయినప్పటికి ఒత్తిడి ఏర్పడి, వ్యాధి నిరోధకశక్తి తగ్గి తరుచూ వ్యాధుల బారిన పడడం, మేత తీసుకోకపోవడం వలన పెరుగుదల తగ్గుతుంది. వర్షాకాలంలో ఆకస్మాత్తుగా ఏర్పడే వాతావరణ మార్పుల వలన ప్లవకాలు ఒక్కసారిగా చనిపోతాయి. ఈ పరిస్థితిని 'ప్లాంక్టన్ క్రాష్' అంటారు. చనిపోయిన ప్లాంక్టన్ కుళ్లడం ద్వారా కూడా ఆక్సిజన్ పరిమాణం తగ్గిపోతుంది.



★ ఇటువంటి సందర్భాలలో వీలయినంత వరకు చెరువుల్లోకి కొత్త నీటిని తోడుకోవాలి. నీటిని పెట్టే అవకాశం లేనప్పుడు పంపుల ద్వారా నీటిని తిరగతోడడం ద్వారా ఆక్సిజన్ పరిమాణాన్ని పెంచుకోవచ్చు. మేతలను, ఎరువులను తాత్కాలికంగా ఆపేయాలి. కాల్షియం పెరాక్సైడ్ ఎకరాకు కిలో లేదా హైడ్రోజన్ పెరాక్సైడ్ ఎకరాకు లీటరు చొప్పున వాడి తాత్కాలికంగా ఆక్సిజన్‌ను పెంచుకోవచ్చు.

సున్నం వాడకం: ఉదయం సమయాల్లో ఎకరాకు 10 నుండి 20 కిలోల వ్యవసాయ సున్నం వాడకం ద్వారా హఠాత్తుగా పి.హెచ్. విలువలు మారకుండా ఆపి చేపలపై వత్తిడి తగ్గించుకోవచ్చు. సున్నం వాడకం ద్వారా కార్బన్‌డైఆక్సైడ్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించుకోవచ్చు.

అమ్మోనియం ప్రభావం: వర్షాకాలంలో చేపలు మేతలను తినకుండా వదిలేయడం వల్ల మిగిలిన మేతలు, సేంద్రియ పదార్థాలు కుళ్లడం వలన అమ్మోనియం వంటి విష వాయువులు విడుదలయి చేపలు చనిపోవడానికి కారణమవుతుంది.

– సి.హెచ్.బాలకృష్ణ, డి.చిన్నంనాయుడు, కృషి విజ్ఞానకేంద్రం ఆమదాలవలస

పుదీన సాగుకు సూచనలు

పుదీనా తైలం ఉత్పత్తిలో మన దేశం అగ్రస్థానంలో ఉంది. పుదీనాలో 4 రకాలు ఉన్నాయి. అవి జపనీస్ పుదీనా, స్పియర్ పుదీనా, పిప్పర్‌మెంట్ పుదీనా, బర్గామెట్ పుదీనా. మనదేశంలో జపాన్ పుదీనాకు మంచి గిరాకి ఉంది. దీని తైలాన్ని సుగంధ పరిమళాలు, పాన్‌మసాలా, దగ్గు, జలుబు, నొప్పులను తగ్గించే ఔషధాల తయారిలో వినియోగిస్తారు.

★ పుదీనా ఉష్ణ వాతావరణంలో బాగ పెరుగుతుంది. చలి, మంచు ప్రాంతాలు అనుకూలించవు. ఎర్రనేలలు, నల్ల నేలలు అనుకూలం. ఉదజని సూచిక 6.0 నుంచి 7.5 ఉన్న భూములు అనుకూలం.

★ దీనిని వేర్ల ద్వారా, కాండపు ముక్కల ద్వారా వ్యాప్తి చేస్తారు. ఎకరానికి 3-4 క్వింటాళ్ల తీగ ముక్కలు అవసరం. తీగముక్కలను 45 సెం.మీ. దూరంలో, వరుసలలో నాటుకొని మట్టితో కప్పాలి. ఇవి చిగుర్లు తొడిగి తీగలు సాగుతాయి.

రకాలు: శివాలిక్, హిమాలయ, కోసిమైయసక్షమ్ అనే రకాలు జపాన్ పుదీనాలో ముఖ్యమైనవి..

ఎరువులు: అఖరి దుక్కిలో 5 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల నత్రజని, 25 కిలోల భాస్వరం, 15 కిలోల పొటాష్ వేసుకోవాలి. నత్రజని 3 దఫాలుగా అనగా అఖరి దుక్కిలో సగం, 40 రోజులు, 80 రోజులకు మిగతా నత్రజని ఎరువు వేసుకోవాలి.



★ ప్రతి 7-10 రోజులకు తప్పనిసరిగా నీరు పెట్టాలి. పంటకాలంలో కనీసం 15 తడులు ఇవ్వాలి.

★ నాటిన తర్వాత 120 రోజులకు మొదటిసారిగా, తదుపరి 60-70 రోజులకు కోతలు తీసుకొని నూనెబట్టి ద్వారా తైలాన్ని తీయాలి. కోత తరువాత 4-5 గంటలు నీడలో ఆరబెడితే నాణ్యత బాగుంటుంది. రెండు లేదా మూడు కోతల తర్వాత పైరును తీసేసి మళ్లీ నాటుకోవాలి.

★ ఎకరాకు దిగుబడి 15-20 టన్నులు, తద్వారా 70-75 కిలోల తైలం లభిస్తుంది. ఎకరాకు ఖర్చు రూ.8 వేల నుంచి రూ.10 వేలు (మొదటి సంవత్సరం) నికరాదాయం రూ.15 వేల వరకు ఉంటుంది.

పురస్కారాలు అందుకునేది వీరే..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదానం



నేడు పంద్రాగస్టు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రతిభా పాటవాలు చూపిన పలువురు అధికారులు, సిబ్బందికి మంగళవారం పురస్కారాలు ప్రదానం చేయనున్నారు. పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే స్వాతంత్ర్య దిన వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి యనమల రామ కృష్ణుడు, జిల్లా మంత్రులు, కలెక్టర్ చేతుల మీదుగా సంబంధిత అధికారులు, సిబ్బంది అవార్డులు, ప్రశంసాపత్రాలు స్వీకరించనున్నారు. జిల్లా అధికారులతో పాటు ఆయా శాఖల పరంగా పురస్కారాలకు ఎంపికైన వారి వివరాలు....

జిల్లా అధికారులు

ఎం. వేణుగోపాలరెడ్డి(ముడ వీసీ), ఎన్‌వీవీ సత్యనారాయణ(ఎస్సీ కార్పొరేషన్ ఈడీ), ఎన్‌వీఆర్ ఆనందబాబు(డీసీవో), కె. శ్రీనివాసరావు(ఇరిగేషన్ ఎస్‌ఈ), పీజే బెనర్జీ(డీఎఫ్‌వో), ఆర్. విజయ కుమార్(సర్వే ఏడీ), ఆర్. యుగంధర్(బీసీ వెల్ఫేర్ డీడీ), డీవీ సత్యప్రసాద్(ఎక్సైజ్ డీసీ), ఇ. మీరాప్రసాద్(డీటీసీ), డి. చంద్రశేఖరరాజు(డీఆర్డీఏ పీడీ), బి. రాజగోపాలరావు(డ్వామా పీడీ), డా. ఆర్. ఆదినారాయణ(డీఎంవో), డా. టీవీఎస్ఎన్ శాస్త్రి(డీఎంహెచ్‌వో), యు. నరసింహారావు(అగ్రి, జేడీ), కె. శ్రీనివాసరావు(డీఎం, నెడ్‌క్యాప్), కెడీవీఎం ప్రసాదబాబు(ఎస్ఎస్ఏ పీవో), కె. సుబ్రమణ్యేశ్వరరావు(ఏడీ, మైన్స్)

కలెక్టరేట్ ఉద్యోగులు..

మైనర్‌బాబు, ఏఎన్ఎం విజయలక్ష్మీ, యు. ఆనంద్, పి. కల్పన, వి. లక్ష్మీప్రసాద్

గుడివాడ ఆర్డీవో కార్యాలయం..

శ్రీను, వెన్నెల, బి. వెంకటేశ్వరరావు, బి. మారయ్య

బందరు ఆర్డీవో కార్యాలయం..

వి. వి. భరత్‌రెడ్డి, అడపా అనంతలక్ష్మీ

విజయవాడ ఆర్డీవో కార్యాలయం

షేక్ లతీఫ్‌పాషా, బి. నారాయణ, ఆర్. శివరావు, బి. శ్రీనివాసరావు

నూజివీడు ఆర్డీవో కార్యాలయం..

కె. వి. సీతారామ్, పి. వి. ఎల్. నరసింహారావు, ఎన్. సుబ్బారావు

జేసీ క్యాంప్ ఆఫీస్: నూర్‌మహ్మద్

కలెక్టర్ క్యాంప్ ఆఫీస్: పి. నాగరాజు, వి. బాల కృష్ణ, బి. శ్రీను, ఆదినారాయణ

విజయవాడ పోలీస్ కమిషనరేట్: ఫణిరాజు, సత్యనారాయణ, విష్ణుకుమార్, శిరీష, అంకారావు, వీరాంజనేయులు, పెద్దిరాజు, బాలయ్య, శివప్రసాద్, కృష్ణకుమార్, దుర్గారావు, మధుసూదనరావు, ఇమ్మానుయేల్, శివకుమార్, ఖలీల్, శ్రీనివాసరావు, సాయికుమార్, శేషగిరిరావు, అనీల్, వెంకటేశ్వరరావు, రమణ, స్వప్న, ఎల్. కిరణ్, మురళీకృష్ణ, జబ్బార్, నవీన్‌కుమార్, నిర్మలా, బేబీరాణి, దుర్గాప్రసాద్, శేషాచార్యులు

జిల్లా ఎస్పీ కార్యాలయం: కె. వాసవి(సీఐ), హబీబ్‌బాషా(ఎస్సై), ఎండి. కిషోర్(ఏఎస్సై) సత్యనారాయణ, అనీల్‌కుమార్, కళ్యాణ్, సుబ్బారావు, శ్రీనివాస్, రవికుమార్(సీఐ), రాంబాబు(ఎస్సై), దుర్గాప్రసాద్(ఏఎస్సై), రణ్‌ధీర్‌బాబు, ఎం. రామ్ కుమార్(సీఐ), కె. శివనారాయణ(ఎస్సై), శంకర్(ఏఎస్సై), రవికుమార్, ఎస్‌వీవీఎస్ మూర్తి(సీఐ), రాజారెడ్డి(ఎస్సై), వి. వెంకటేశ్వర రావు(ఏఎస్సై), కృష్ణమూర్తి, వై. సత్యకిషోర్(సీఐ), రమణ(ఎస్సై), బి. వి. రామారావు(ఏఎస్సై), వెంకటేశ్వరరావు నాగరాజు, రాజు, బాలాజీనాయక్, సూరిబాబు, నరసింహారావు, సుబ్రమణ్యం

వ్యవసాయశాఖ జేడీ కార్యాలయం: జయప్రద(ఏడీఏ), భానుప్రకాష్(ఎంఏవో), షేక్‌జరీనా, వరలక్ష్మీ

పశుసంవర్ధకశాఖ: డా. రవిసుబ్రమణ్యేశ్వర్, వి. ధనలక్ష్మీ, కె. నాగేశ్వరరావు, ఎన్. హేమంత్ కుమార్

ఆయుష్: డా. వి. వి. రామకృష్ణమాచార్యులు, డా. బి. భాస్కరరావు

బ్యాంకులు: ఎన్. రంగబాబు(కేడీసీసీ డీజీఎం), కె. రాంబాబు(ఇండియన్‌బ్యాంకు చీఫ్ మేనేజర్)

బీసీ కో-ఆపరేటివ్ సొసైటీ: రాజేంద్రబాబు, ఎస్వీఎన్ ప్రసాద్

బీసీ సంక్షేమ శాఖ: కె. వెంకటేశ్వరరావు, పి. వి. రామరాజు, ఎ. రజనీకుమారి

పౌరసరఫరాల శాఖ: ఎన్. వెంకటరాముడు(ఏఎస్‌వో), పి. కోమలీపద్మ, హేమంత్

ఆడిట్: ఎం. శేషయ్య

డీఆర్‌డీఏ: కనకారావు, శ్రీను, పాండురంగారావు, లూర్దుమేరీ, సునీతలక్ష్మీ, పద్మ, రవిచంద్రన్(ఏజీఎం ఎస్‌బీఐ), సుందరయ్య(డీజీఎం ఎస్‌బీఐ)

డ్రగ్స్ కంట్రోల్: అన్వేష్‌రెడ్డి

డ్వామా: హేమంతకుమారి, జనార్ధనరావు, సంతోష్‌కుమార్, లంకబాబు, జె. దాస్, వెంకట కృష్ణారావు, విద్య. పి. వెంకటేశ్వరరావు, శ్రీకృష్ణాంజనేయులు, ఎన్ఎన్‌వీ ఆంజనేయులు,ఎ. అశోక్‌చక్రవర్తి

ఏపీఎస్‌పీడీసీఎల్: జి. కమలకుమారి, రామ్మూర్తి, నాగసాయి

దేవాదాయశాఖ: కెఎల్ఎన్ శెట్టి

ఎక్సైజ్: ఎస్. రమేష్, ఎన్. శ్రీధర్, డి. ఎస్. ఎస్. వి. ప్రసాద్, కె. కుటుంబరావు

అగ్నిమాపకశాఖ: ఎం. నవీన్‌బాబు, కె. నరేష్, ఎస్‌కె బాజీ

ఉద్యానశాఖ: ఆర్. హేమ

ఏపీఐఐసీ: కెఎంఎన్ఆర్‌వీ ప్రసాద్

పౌరసంబంధాలు: ఎస్‌వీ మోహనరావు

నీటిపారుదలశాఖ: కె. రామకృష్ణ, ఎస్‌కె నూర్జహాన్, టి. విజయ్‌కుమార్

మైక్రో ఇరిగేషన్: ఎ. సుబ్బారావు, ఎన్. శ్రీనివాసరావు

జైళ్ల శాఖ: కార్నీలియస్, ఎ. నాగరాజు

న్యాయశాఖ: ఎం. జయకుమార్(ఏజీపీ), జి. రాజేశ్వరరావు(ఏపీపీ)

వైద్య ఆరోగ్య శాఖ: డా. ఎన్. రామకృష్ణ, బి. సునీలా, ఎం. ఝాన్సీరాణి, డా. రమావత్ నరేంద్ర సింగ్, శ్రీరామ వెంకట శశికళ, డా. ఎన్. గోపాల్ నాయక్, కె. శాంతకుమారి, అనూష, ఏడుకొండలు, ఏసురాజు

ప్రజారోగ్యం: ఓ. శ్రీనివాసరావు

మైనార్టీ కార్పొరేషన్: ఎన్. విజయసారథి

పురపాలక శాఖ: పి. రఘు(బందరు), ఎస్. నారాయణ(గుడివాడ), రామ్మోహనరావు(పెడన), శంకర్(జగ్గయ్యపేట)

★ ఎన్. సి. సి: సీహెచ్ శ్రీనివాసరావు

నెడ్‌కాప్: ఎ. సత్యనారాయణ

డీపీవో కార్యాలయం: ఎ. సత్యనారాయణ, వీ. ఎస్. జాన్సన్, టి. సౌజన్య, ఎస్‌వీ రాధిక, బి. ప్రసాద్

పీఆర్ ఇంజినీరింగ్: జి. సురేష్, రమేష్, పి. సురేష్, అనూరాధ

రెడ్‌క్రాస్: డా. ఎ. శ్రీధర్‌రెడ్డి, డా. సమరం,

కో-ఆపరేటివ్ జాయింట్ రిజిస్ట్రార్ కార్యాలయం: లీలావతి, రమణారెడ్డి, సాంబశివరావు

స్టాంపులు, రిజిస్ట్రేషన్లు: ఎం. ఎస్. జి. కె. మూర్తి, డి. విశ్వనాథ్, ఎన్. ఉషారాణి, ఎ. రాఘవరావు

రహదారులు, భవనాలు: సీహెచ్ఎల్ కిషోర్, ఎం. రామకృష్ణ

ఏపీఎస్‌ఆర్టీసీ: పిఎన్‌వీఎంఎస్ సత్యనారాయణ మూర్తి(డీపో మేనేజర్ బందరు),రాజేష్‌కుమార్(డీఎం గవర్నర్‌పేట), సురేష్‌కుమార్

ఎస్.ఎస్.ఏ: హైమేశ్వరరావు, ఎం.వెంకటలక్ష్మీ

ఎస్సీ సొసైటీ: జె. బాబూరావు, ఎం. లావణ్య

స్కౌట్స్ అండ్ గైడ్స్: కైలాసపతి, డి. ప్రసాద్

సెరీ కల్చర్: ఏసురత్నం

సోషల్‌వెల్ఫేర్ జేడీ కార్యాలయం: సీహెచ్ లక్ష్మీనారాయణ, జి. జనార్ధనరావు, జి. రాజకుమార్

స్టేట్ టాక్స్ డిపార్ట్‌మెంట్(జేసీ): పి. ఎస్. సుందర ప్రసాద్, టి. నాగప్రసాద్, బి. రాము, కె. వి. జగదీశ్వరరావు, బి. సాంబశివరావు, ఎం. స్వరూపారాణి, వివివి రాధాకృష్ణ, జి. ఝాన్సీలక్ష్మీ

స్టెప్ కృష్ణా: ఎన్. నాగేశ్వరరావు

సర్వే, రికార్డులు: జి. రంగారావు, ఎం. డి. ప్రవీణ్ సుల్తానా, వి. తోయజాక్షరావు

డీటీటీ పీవో: కె. రాజేంద్రప్రసాద్

రవాణా: వీఎస్‌వీ సన్యాసిరావునాయుడు, కె. ఆంజనేయప్రసాద్, కె. నాగిరెడ్డి

ఖజానా: కెకెఎస్‌కె మల్లేశ్వరరావు, ఎన్. కృష్ణారావు

గిరిజన సంక్షేమం: జి. జె. దేవరాజ్, ఎం. వెంకటేశ్వరరావు

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్: వి. ఎం. ఇందిరాదేవీ, కె. రామకృష్ణ

పోలీస్ విజిలెన్స్: ఎ. రామాంజనేయులు, జేవీ జనార్ధనరావు

స్త్రీ శిశుసంక్షేమం: కె. గ్లోరి, సీహెచ్ పద్మావతి, టి. నాగేశ్వరరావు, పి. వెంకటరమణ

ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్, కృష్ణా: వి. రామకృష్ణారావు

జడ్పీ: ఎంవీవీ శ్రీనివాసరావు, దారపు శ్రీనివాస్, కె. జె. నాగేశ్వరి, బి. సురేష్, జీవీ సూర్యనారాయణ(ఎంపీడీవో), కె. శ్రీనివాసరెడ్డి(ఎంపీడీవో) పీఎస్ఆర్ ప్రసాద్(ఎంపీడీవో)

దోపిడీ రహిత సమాజం కోసం పోరాటం

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేష్

నందిగామ, న్యూస్‌టుడే: దోపిడీ రహిత సమాజం కోసం ఏఐటీయూసీ పోరాటం చేస్తోందని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేష్ అన్నారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఉద్యమాలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. నందిగామలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సంఘం కోస్తాంధ్ర జిల్లాల ప్రతినిధుల శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. ముగింపు సమాశానికి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జరబన నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఓబులేష్ మాట్లాడుతూ యాజమాన్యాల దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులంతా ఏకమై పోరాటం చేయాలని సూచించారు. సమష్టి నిర్ణయాలు, వ్యక్తిగత బాధ్యతలు తీసుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ అనేక ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న హక్కులు, చట్టాలను పాలకులు హరించి వేస్తున్నారని విమర్శించారు. కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా ఉండి వాటిని కాపాడుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు కొండపల్లి అప్పారావు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, రాధాకృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావు, సీపీఐ పట్టణ కార్యదర్శి బండారు వెంకట్రావు, ఆహ్వాన కమిటీ సభ్యులు పర్చూరి రాజేంద్రబాబు, ఆవుల గోపీనాథ్, అరుణ్, హస్సేన్, బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఓబులేష్

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!

బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయిల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.



ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు

– గాంధీజీ



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!



వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- పీవీ రమణకుమార్, చిలకలూరి పేట



బాజీ రౌత్ కథ విన్నారా?

అతనెవరా? చిన్నవయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయక బ్రిటిష్ వాళ్లను ఎదిరించాడు. స్వాతంత్ర్యం కోసం అతను చేసిన త్యాగానికిగానూ తన పేరుతో పురస్కారాలూ ఇస్తున్నారు. ఇంకా బోలెడు కబుర్లున్నాయ్...


బాలభారతం

ఆగస్టు సంచికలో

bb@ramojifoundation.org

Cell: 80085 51844

చిలిపి ప్రశ్న



నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం


ఏమిటిది?


పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?



బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.





జవాబులు: బొమ్మల్లో ఏముంది: 1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11. Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn వచ్చే సందేశం: INDEPENDENCE DAY చిలిపి ప్రశ్న: కలల్లో! ఏమిటిది: Get up and go

బాధితులను పరామర్శించిన కలెక్టర్

భాస్కరపురం, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం వెలివోలు గ్రామం వద్ద కరకట్టపై సోమవారం సాయంత్రం బొలేరో ట్రక్కు ప్రమాదానికి గురైంది. ప్రమాదంలో గాయపడిన వారిలో ఏడుగురిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన సేవలు అందించాల్సిందిగా సూపరింటెండెంట్ జయకుమార్‌ను ఆదేశించారు. బాధితులకు భోజన సదుపాయం కల్పించాల్సిందిగా రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఎఫ్ఐఆర్ నమోదైందని బాధితులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు ఏటిమోగ ప్రాంతానికి చెందిన దాదాపు 20 మంది శ్రీకాకుళంలో శుభకార్యానికి హాజరై తిరిగివస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆసుపత్రి ఆర్ఎంవో అల్లాడ శ్రీనివాసరావు,తహసీల్దారు బి.నారదముని తదితరులు అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



క్షతగాత్రులను పరామర్శిస్తున్న కలెక్టర్ లక్ష్మీ కాంతం

గ్రామాల్లో నర్సరీలు.: కలెక్టరు

విజయవాడ సబ్‌కలెక్టరేట్: జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ మొక్కల నర్సరీలు, పశుగ్రాస క్షేత్రాలను నెలకొల్పేలా చూడాలని కలెక్టరు బి.లక్ష్మీకాంతం సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం టెలీకాన్ఫరెన్సు నిర్వహించిన అనంతరం, కలెక్టరు నగరంలోని తమ విడిది కార్యాలయంలో జిల్లా అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో గ్రామ సమైక్య సంఘాల ద్వారా గ్రామాల్లో రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి, వాటిని సంరక్షించే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. మొక్కలు నాటడడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా కృషి చేయాలన్నారు. పశుగ్రాస క్షేత్రాలకు అవసరమైన భూ సేకరణకు పశుసంవర్ధక శాఖ అధికారులకు తహసీల్దార్లు సహకరించాలని సూచించారు. నెలాఖరు నాటికి జిల్లాను బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా ప్రకటించేలా చూడాలని గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య మిషను అధికారులను ఆదేశించారు.

పొరుగు సేవల విధానంలో ఖాళీ ఉద్యోగాల భర్తీ

జిల్లాలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను పొరుగు సేవలు విధానంలో భర్తీ చేయనున్నట్లు కలెక్టరు తెలిపారు. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టినట్లు వివరించారు. జిల్లాలో మద్యం అనుబంధ దుకాణాలను లేకుండా చేశామని, ఎవరైనా అనధికారికంగా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వరి నాట్లు విషయమై మాట్లాడుతూ ఈనెల 20 నాటికి నూరు శాతం నాట్లు పూర్తవ్వాలని వ్యవసాయాధికారులకు సూచించారు. వివిధ శాఖల పరిధిలో ఉన్న పెండింగు దస్త్రాలు, అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో డ్వామా, డీఆర్డీఏ, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు బి.రాజగోపాల్, డి.చంద్రశేఖరరాజు, వి.శరత్‌బాబు, వ్యవసాయ శాఖ జేడీ యు.నరసింహారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పది రూపాయల నాణాలను తిరస్కరిస్తే చర్యలు

విజయవాడ సబ్‌కలెక్టరేట్: పది రూపాయల నాణెం చెల్లుబాటుపై ఉన్న అపోహలను తొలగించేలా అధికారులు కృషి చేయాలని కలెక్టరు బి.లక్ష్మీకాంతం సూచించారు. పది నాణాలను తిరస్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈవిషయమై నగరంలోని తమ విడిది కార్యాలయం నుంచి కలెక్టరు సోమవారం దూరవాణి సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పది రూపాయల నాణాలను ప్రజల నుంచి తీసుకునేందుకు వర్తక, వ్యాపార సంస్థలు, చిల్లర దుకాణాల వారు, ఆటో డ్రైవర్లు తదితరాల వారు నిరాకరిస్తున్నట్టు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చినట్టు తెలిపారు. ఈక్రమంలో బ్యాంకర్లతో చర్చించి ప్రజల నుంచి పది రూపాయల నాణాలను స్వీకరించేలా చూడాలన్నారు. దీనిపై అన్ని బ్యాంకు శాఖలకు ఆదేశాలను జారీ చేసి, నాణాలు చలామణిలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకులు, వర్తక, వ్యాపార సంస్థలు, చిల్లర దుకాణాలు, ఆటో డ్రైవర్లు పది రూపాయల నాణాలను తిరస్కరిస్తే స్థానిక తహసిల్దార్లకు ఫిర్యాదు చేయాలని, వాటిని స్వీకరించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

డీసీపీ కాంతిరాణా టాటాకు పదోన్నతి



కాంతిరాణా టాటాకు కాలర్ క్యాప్స్ అమరుస్తున్న సీపీ గౌతం సవాంగ్

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: విజయవాడ శాంతిభద్రతల విభాగం డీసీపీ-2 కాంతిరాణాటాటా సీనియర్ ఐపీఎస్ అధికారిగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా విజయవాడ పోలీస్ కమిషనర్ డి.గౌతం సవాంగ్ పదోన్నతి పొందిన కాంతిరాణాటాటాకు కాలర్ క్యాప్స్ అమర్చి అభినందించారు.

జీవో నెంబరు 151 ప్రకారం వేతనాలు చెల్లించాలి

గాంధీనగర్: చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగులకు జీవో 151 ప్రకారం వేతనాలు చెల్లించాలని చికిత్సలను ప్రభుత్వమే నేరుగా నిర్వహించి ఇతర సమస్యలను పరిష్కరించాలని చంద్రన్న సంచార చికిత్స(104) ఒప్పంద ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రవిచంద్ర, జె.సింహాచలం డిమాండ్ చేశారు. సోమవారం విజయవాడ అలంకార్ ధర్నా చౌక్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగులు గతంలో కలెక్టర్ పర్యవేక్షణలో పని చేసేవారని అనంతరం ప్రభుత్వం ప్రయివేటు సంస్థకు అప్పగించిదని అయితే హైకోర్టు ఆ సంస్థకు టెండర్లు రద్దు చేయాలని ఉత్తర్వులు ఇచ్చినట్లు గుర్తు చేశారు.

నగరంలో పోలీసుల విస్తృత తనిఖీలు



హోటల్ రికార్డులు పరిశీలిస్తున్న సీఐ పవన్‌కుమార్‌రెడ్డి

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముందస్తు భద్రతాచర్యల్లో భాగంగా నగరంలోని హోటళ్లు, లాడ్జిల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల విభాగం, టాస్క్‌ఫోర్స్ పోలీసులు నగరంలో ఏకకాలంలో ఆదివారం, సోమవారం రాత్రి తనిఖీలు చేశారు. గవర్నర్‌పేట, గాంధీనగర్, రైల్వే స్టేషన్, బస్టేషన్లలోని హోటళ్లను సైతం తనిఖీలు చేసి ఆయా రికార్డులను పరిశీలించారు. ఇతర రాష్ట్రాల వారి వివరాలను తెలుసుకుని వారు వచ్చిన పని విషయాలను తెలుసుకున్నారు. నగరంలోని ముఖ్యమైన కూడళ్లలో పోలీసు పికెట్లు ఏర్పాట్లు చేశారు. ముందస్తు భద్రతాచర్యల్లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

బస్టేషన్, న్యూస్‌టుడే: వరుసగా సెలవులు రావడంతో నగరం నుంచి సొంత ఊర్లకు చేరుకున్న ప్రయాణికులు తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిప్యూటీ సిటీ ట్రాఫిక్ మేనేజర్ కె. నాగేంద్రబాబు సోమవారం తెలిపారు. పండిట్ నెహ్రూ బస్టేషన్ నుంచి హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, విశాఖపట్నం, రాయలసీమ తదితర రూట్లలో షెడ్యూల్‌లో ఉన్న బస్సులకు అదనంగా సుమారు 150 ప్రత్యేక బస్సులు నడపడానికి అధికారులు నిర్ణయించారని తెలిపారు. ప్రత్యేక బస్సులకు అడ్వాన్స్‌డ్ టికెట్ రిజర్వేషన్ సౌకర్యం ఉందని, ఏటీబీ ఏజెంట్ల ద్వారా, ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు రిజర్వ్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రయాణికుల సంఖ్య పెరిగితే బస్సులు పెంచేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సెలవుల చివరి రోజు మంగళవారం రాత్రి 8 గంటల నుంచి బస్సులు బయలు దేరుతాయని, అరైవల్ బ్లాక్‌లో 53 నుంచి 59 వరకు ప్రత్యేక ప్లాట్‌ఫాంలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక బస్‌ల సర్వీస్ నెంబర్లు 9500 నుంచి వరుస సంఖ్యలో ఇచ్చామన్నారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

16న టెన్నీకాయిట్ జట్ల ఎంపికలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే : ఈ నెల 16వ తేదీన నూజివీడులోని ఎస్సార్‌ఆర్ బాలుర పాఠశాలలో రాష్ట్ర స్థాయి టెన్నీకాయిట్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా టెన్నీకాయిట్ అసోసియేషన్ కార్యదర్శి డి.సూర్యనారాయణ తెలిపారు. 1 ఏప్రిల్, 2003 తర్వాత జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు. వివరాలకు పీఈటీ ఎన్.భాస్కర్ 94406 96797 ఫోన్ నెంబరులో సంప్రదించాలని ఆయన సూచించారు.




స్వాతంత్ర్య చరిత్ర పుటల్లో

తిరువూరుకు స్థానం

చిరస్మరణీయమైన స్వాతంత్ర్య వీర భారతగాథ తొలిపర్వంలో తిరువూరు పరిధిలోని పలు గ్రామాలు ముఖ్యభూమికను పోషించాయి. బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటయోధుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు జరిగాయి. కొందరు జైలు జీవితాలను గడపగా, మరికొందరు అజ్ఞాతవాసం గడిపారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ అందిస్తున్న ప్రత్యేక కథనం.

- న్యూస్‌టుడే, తిరువూరు



చౌటపల్లి గ్రామం ముఖచిత్రం

తిరువూరు తాలుకా స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రస్తావిస్తే మొదట గంపలగూడెం గుర్తుకు వస్తుంది. 1920 నుంచి గ్రామానికి చెందిన కొందరు జాతీయోధ్యమంలో కీలక పాత్ర పోషించారు. కోటగిరి వెంకటకృష్ణారావు, పేట బాపయ్య ఉప్పు సత్యాగ్రహాన్ని విజయవాడ కేంద్రంగా నడిపించారు. హోంరూల్ ఉద్యమ సమయంలో కాంగ్రెస్‌లో చేరిన వెంకట కృష్ణారావు 1919లో గంపలగూడెంలో జరిగిన కృష్ణా మండల రాజకీయ మహాసభకు ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా వ్యవహరించారు. 1930లో ఆర్లపాడుకు చెందిన ఊటుకూరు సత్యనారాయణ, మామునూరుకు చెందిన నాగభూషణరావు ఉపన్యాసాలు ఇచ్చారని బ్రిటీష్ సర్కారు అరెస్టు చేసింది. స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఆదిలోనే కట్టడి చేయాలని భావించిన బ్రిటీష్ పాలకులు నిరంకుశంగా వ్యవహరించటంతో వెంకటకృష్ణారావు, పేట బాపయ్య, కఠారు వీరాస్వామి, గోవిందరావు, రంగనాయకులు, రాఘవరపు వెంకయ్య, ఊటుకూరు లక్ష్మీ నరసింహారావులు రాజమండ్రి జైలులో, మురుకుంట్ల వెంకటప్పయ్య, చారుగుండ్ల సీతారామగుప్త, ఊటుకూరు రామకృష్ణారావు, కోటగిరి పార్థసారథి, కాసులనాటి వెంకటేశ్వర్లు, పొన్నలూరి రాధాకృష్ణమూర్తి, కోటగిరి సూర్యప్రకాశరావు తంజావూరు జైలులో శిక్ష అనుభవించారు.

లండన్ హస్ ఆఫ్ కామర్సులో ప్రస్తావన

తిరువూరు తాలుకా కార్యాలయం రహదారిలో ఖద్దరు దుస్తులు ధరించి వెళ్తున్న న్యాయవాది పీసపాటి లక్ష్మీకాంతం, కోటమర్తి సీతారామయ్యలను పోలీసులు అడ్డుకున్నారు. ఇద్దర్ని నడిరోడ్డుపై దుస్తులు తీయించి నడిపించిన విషయం తీవ్ర సంచలనం రేపింది. ఈ విషయాన్ని లండన్ హౌస్ ఆఫ్ కామర్సు సభలో చర్చకు వచ్చింది. 1942లో మారేపల్లి సుబ్బారావు, కఠారు వెంకయ్య మరికొందరితో కలిసి తిరువూరు-నూజివీడు మార్గంలో తంతి తీగలు ధ్వంసం చేయటంతో అరెస్టు వారెంట్ జారీ చేశారు. దీంతో వీరిద్దరూ చాలా కాలం అజ్ఞాత జీవితం గడిపారు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో తిరువూరులోని జిల్లా బోర్డు హైస్కూల్ పాకల్ని తగులబెట్టారు. గంగు సత్యనారాయణ అనే విద్యార్థిని అరెస్టు చేయగా అప్పటికి అతని వయసు 14 ఏళ్లు. పోలీసులు చాలా రోజుల పాటు అదుపులో ఉంచుకొని విచారణ అనంతరం 12 కొరడా దెబ్బలు శిక్షగా విధించారు. స్వాతంత్ర్య పోరాటం, రజాకార్ల ఉద్యమాలకు కేంద్ర బిందువుగా నిలిచి చరిత్ర పుటల్లో తిరువూరు తాలుకా తనకంటూ ఒక పేజీని లిఖించుకుంది.



తిరువూరు ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలోని స్వాతంత్ర్య సమరయోధుల స్మారక స్తూపం



ఆలయ యాగశాలలో పవిత్రాలకు హోమం నిర్వహిస్తున్న అర్చకులు

నేడు నెమలి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

నెమలి (గంపలగూడెం), న్యూస్‌టుడే: భాగవోత్తముడు, గోపీకా వల్లభుడైన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మంగళవారం గంపలగూడెం మండలం నెమలిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 4.30 గంటలకే స్వామివారికి సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చనలతో మేలుకొలుపు ఉంటుంది. స్వామివారి మూలవిరాట్‌ను పవిత్ర మాలలతో శోభాయమానంగా అలంకరిస్తారు. 5గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచన, ఆరాధన, బాలభోగ నివేదన చేస్తారు. యాగశాలలో స్వామివారికి 9గంటలకు 1008 తులసీ దళాలతో సహస్రనామ పూజ, 108 తామర పుష్పాలతో అష్టోత్తర శతనామ పూజ నిర్వహిస్తారు. తదుపరి ద్వాదశాక్షరి మహా యజ్ఞం ఉంటుంది. 11గంటలకు శ్రీకృష్ణ మాలధారణ భక్తులకు దీక్షా విరమణ చేస్తారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన 9 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించి భక్తులకు పంపిణీ చేస్తారు. సాయంత్రం 6గంటలకు ఆలయ ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని భక్తజన సమక్షంలో వేడుకగా నిర్వహిస్తారు. రాత్రికి గ్రామోత్సవం, పౌర్ణరీక మహాశాంతి హోమం చేస్తారు. ఈనేపథ్యంలో తరలివచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

పవిత్రాలకు శయనాధివాసం

నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో రెండో రోజైన సోమవారం ఉదయం పవిత్రశుద్ధి, అగ్ని ప్రతిష్ఠాపన, త్రేతాగ్ని హోమం, సాయంత్రం పవిత్రమాలలకు శయనాధివాసం, సర్వదేవత ఆహ్వానం తదితర పూజలు నిర్వహించారు. ప్రధానార్చకులు టి.గోపాలాచార్యులు ఆధ్వర్యంలో రుత్విక బృందం ఉత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తోంది. వివిధ గ్రామాలకు చెందిన దంపతులు యాగశాలలో నిర్వహించిన హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకున భక్తులు పెద్దఎత్తున ఆలయానికి తరలివచ్చారు. పాల పొంగళ్లతో మొక్కులు చెల్లించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్, సభ్యురాలు ఎస్.పద్మావతి, ఎంపీటీసీ సభ్యుడు వి.వెంకట్రావు, అధికారులు పాల్గొన్నారు.

20న లలితా సహస్రనామ పారాయణ

గొల్లపూడి, న్యూస్‌టుడే: ఈనెల 20వ తేదీన గొల్లపూడి స్నానఘాట్ వద్ద సామూహిక లలితా సహస్రనామ పారాయణ నిర్వహిస్తున్నట్లు దుర్గగుడి పాలకమండలి సభ్యులు గూడపాటి పద్మశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గగుడి స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ నేతృత్వంలో కృష్ణమ్మకు ప్రత్యేక హారతులు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. గజల్ శ్రీనివాస్ బృందంతో భక్తి సంగీత విభావరి ఉంటుందని తెలిపారు. భక్తులు ఆ రోజు సాయంత్రం 5:30 గంటలకు గొల్లపూడి స్నానఘాట్ వద్దకు రావాలని కోరారు.

సమాజంలో మార్పు తీసుకొచ్చేది రచయితలే

- ముగిసిన ఈశాన్య, దక్షిణ రచయితల సమాగమం
- ఆకట్టుకున్న కథాపఠనం

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: సాహిత్యాన్ని రచయితలు మార్పిడి చేసుకోవాలని ఈశాన్య, దక్షిణ రచయితల సమాగమం తీర్మానించింది. కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో విజయవాడలో రెండు రోజులుగా జరుగుతున్న 'ఈశాన్య, దక్షిణ రచయితల సమాగమం' సోమవారం సాయంత్రంతో ముగిసింది. ఈ సమావేశానికి ఈశాన్య భారతదేశానికి చెందిన ఏడు రాష్ట్రాలు, దక్షిణ భారతదేశానికి చెందిన ఆరు రాష్ట్రాల రచయితలు పాల్గొన్నారు. రెండు రోజులుగా జరిగిన ఈ సమావేశంలో రచయితలు పలు అంశాలపై చర్చించారు. సాహిత్యం సమాజానికి ఎంత అవసరమనే విషయంపై పలువురు రచయితలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమాజంలో మార్పు తీసుకువచ్చే సత్తా రచయితలకు మాత్రమే ఉందని పలువురు రచయితలు పేర్కొన్నారు. కెహెచ్ కుంజో సింగ్ అధ్యక్షతన జరిగిన సమకాలీన సాహిత్య ధోరణులు అంశంపై మృదుల్ బోర్డోలాయ్ (అస్సామీ), కృష్ణ మానవల్లి (కన్నడ), సావిత్రి రాజీవన్ (మళయాళం), ఎన్.నాగమల్లేశ్వరరావు చర్చించారు.



మణిపురి కథల గురించి వివరిస్తున్న కందేష్ సింగ్

ఆకట్టుకున్న కథానిక పఠనం

రెండో రోజు కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు కథానిక పఠనం నిర్వహించారు. శివానంద కకోటి (అస్సామీ), హాలెమనె రాజశేఖర్ (కన్నడ), ఎం.కందేష్ సింగ్ (మణిపురి), పి.సత్యవతి (తెలుగు) తదితర రచయితలు తమ కథలను చదివి వినిపించారు. కథల్లో వస్తున్న మార్పులను వివరించారు. అనంతరం కె.ఇనాక్ అధ్యక్షతన కవి సమాగమం ముగింపు జరిగింది. కార్యక్రమంలో ఈశాన్య, దక్షిణ రాష్ట్రాల రచయితలు పలువురు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల మిలియన్ మార్చ్ గోడ పత్రం ఆవిష్కరణ

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పింఛను (ఏపీ సీపీఎస్) ఉద్యోగుల ఆధ్వర్యంలో సెప్టెంబరు ఒకటో తేదీన నిర్వహించనున్న 'మిలియన్ మార్చ్' గోడ పత్రాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నగరంలోని తమ విడిది కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. సీపీఎస్ ఉద్యోగులకు ఇటీవల గ్రాట్యుటీ, కుటుంబ పింఛనుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేయడం పట్ల ఉద్యోగులు మంత్రి ఉమాకు కృతజ్ఞతలు తెలిపారు. సీపీఎస్ ఉద్యోగుల నగర శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో సీపీఎస్ ఉపాధ్యక్షుడు దాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు, సంఘ నాయకులు లంకేష్, అర్చన, వరలక్ష్మి, నగర సంఘ అధ్యక్ష, కార్యదర్శులు యలమంచిలి రవి, బేతాల సతీష్, సహాధ్యక్షుడు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.